**11వేల వజ్రాలతో రతన్ టాటా పోర్ట్రెయిట్**

ముంబై,అక్టోబర్14,(నిజం చెపుతాం) దేశీయ పారిశ్రామిక వేత రతన్ టాటా గతవారం కన్నుమూసిన సంగతి తెలిసిందే. దీనిపై చాలా మంది తమకు తోచినట్లుగా ఆయనకు నివాళి అర్పిస్తున్నారు.కొందరు సైకత శిల్పాలను తయారు చేయగా, ఇప్పుడు ఒక వినూత్న నివాళి గురించి తెలుసుకుందాం..సూరత్ కి చెందిన ఒక స్వర్ణకారుడు లెజెండరీ వ్యాపారవేత్త రతన్ టాటాకు ఏకంగా 11000 వజ్రాలతో చిత్రాన్ని తయారు చేశారు. రత్నం లాంటి 86 ఏళ్ల రతన్ టాటా చిత్రాన్ని వజ్రాలతో తయారు చేయటం

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**జానీ మాస్టర్ కు బిగ్ షాక్..**

హైదరాబాద్,అక్టోబర్14,(నిజం చెపుతాం) ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ కు ఊహించని మరో బిగ్ షాక్ తగిలింది. టాప్ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ మీద ఆయన దగ్గర అసిస్టెంట్ కొరియోగ్రాఫర్ గా పనిచేసిన 21సంవత్సరాల యువతి లైంగిక వేధింపుల కేసు పెట్టింది.తాను మైనర్ గా ఉన్నప్పుడే ముంబైలో తనను రేప్ చేశాడని పోలీసులకు కేసులు నమోదు అయ్యాయి.

సూర్యాపేట | మంగళవారం | 15-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 254 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## అక్టోబర్ 16న జమ్ము కశ్మీర్ సీఎంగా ప్రమాణం చేయనున్న ఒమర్ అబ్దుల్లా

జమ్ము కశ్మీర్,అక్టోబర్14,(నిజం చెపుతాం) అక్టోబర్ 16న జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ మెజార్టీ సీట్లు దక్కించుకుంది. ఒమర్ అబ్దుల్లానే సీఎం అంటూ... ఫలితాలు రాగానే ఆ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించారు. తాజాగా, రాష్ట్రపతి పాలన ఎత్తివేశారు. ఎన్నికల్లో గెలిచి మెజార్టీ సీట్లు సాధించడంతో ఒమర్ అబ్దుల్లాను లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించారు. రాష్ట్రపతి పాలనను ఎత్తివేసిన మరుసటి రోజు ఈ పరిణామం చోటు చేసుకుంది.అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌కు మెజార్టీకి కావాల్సిన సీట్లు వచ్చాయి. కాంగ్రెస్‌తో నేషనల్ కాన్ఫరెన్స్ జత కట్టింది. ఈ క్రమంలో శాసన సభా పక్ష నేతగా ఒమర్ అబ్దుల్లాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ఆహ్వానించాలని నేషనలిస్ట్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలు లెఫ్టినెంట్ గవర్నర్‌ను కోరాయి. దీంతో 16న కొత్త ప్రభుత్వం ఏర్పాటు, ప్రమాణ స్వీకారానికి ఎల్జీ ఆహ్వానించారు.

### కెనడా నుంచి భారత్ .....

# దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించిన కేంద్రం

- కెనడాలోని దౌత్యవేత్తలకు రక్షణ లేదన్న భారత ప్రభుత్వం
- భద్రత కల్పించే విషయంలో ట్రూడో ప్రభుత్వంపై నమ్మకం లేదన్న భారత్
- హైకమిషనర్, ఇతర దౌత్యవేత్తలు, అధికారులను వెనక్కి పిలిపించిన కేంద్రం

న్యూఢిల్లీ,అక్టోబర్14,(నిజం చెపుతాం) కెనడాలోని భారత హైకమిషనర్, ఇతర దౌత్యవేత్తలను, అధికారులను వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విదేశాంగ శాఖ ప్రకటించింది. కెనడాలోని తమ దౌత్యవేత్తలకు రక్షణ లేదని, అందుకే వెనక్కి పిలిపించాలని నిర్ణయించినట్లు వెల్లడించింది. కెనడాలో తమ దౌత్యవేత్తలకు భద్రత కల్పించే విషయంలో ప్రస్తుత ట్రూడో సర్కార్‌పై తమకు నమ్మకం లేదని తెలిపింది. ఈ నేపథ్యంలో హైకమిషనర్ సహా దౌత్యవేత్తలు వెనక్కి వస్తున్నారు.ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య కేసులో ఇటీవల భారత హైకమిషనర్ సంజయ్ కుమార్ వర్మ సహా పలువురు దౌత్యవేత్తలను అనుమానితులుగా కెనడా పేర్కొంది. దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. భారత హైకమిషనర్‌ను అనుమానితుడిగా పేర్కొనడంతో భారత్ కూడా తీవ్రంగా స్పందించింది.భారత్‌లోని కెనడా దౌత్యవేత్తకు విదేశాంగ శాఖ సమన్లు జారీ చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా భారత హైకమిషనర్, ఇతర దౌత్యవేత్తలను లక్ష్యంగా చేసుకోవడం ఆమోదయోగ్యం కాదని కెనడా దౌత్యాధికారికి భారత్ తేల్చి చెప్పింది. భారత వ్యతిరేక కార్యకలాపాలకు ట్రూడో ప్రభుత్వం ఇస్తున్న మద్దతుకు ప్రతిస్పందనగా తగిన చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని తెలిపింది.



## ఫాక్స్‌కాన్ కంపెనీని .... సందర్శించిన సీఎం రేవంత్ రెడ్డి

- కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కార్యాలయానికి వెళ్లిన సీఎం, మంత్రి శ్రీధర్ బాబు
- సంస్థ చైర్మన్ యాంగ్ లియుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడిన సీఎం
- మౌలిక సదుపాయాలు కల్పిస్తామని హామీ



రంగారెడ్డి,అక్టోబర్14,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫాక్స్‌కాన్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. రంగారెడ్డి జిల్లా కొంగరకలాన్‌లోని ఫాక్స్‌కాన్ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు వెళ్లారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ యాంగ్ లియుతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.కంపెనీకి కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మరిన్ని విభాగాల్లో పెట్టుబడులకు ముందుకు రావాలని కోరారు. ఎలక్ట్రిక్, లిథియం బ్యాటరీ విభాగాల్లోనూ పెట్టుబడులు పెట్టాలన్నారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులను... సంస్థ పురోగతి, ఇతర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఢిల్లీకి రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 17న ఢిల్లీకి వెళ్లనున్నారు. 17న ఢిల్లీలో సీడబ్ల్యూసీ వర్కింగ్ కమిటీ సమావేశం ఉంది. ఈ సమావేశానికి రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. ఆయనతో పాటు తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, పార్టీ నేత వంశీచంద్ రెడ్డి తదితరులు హాజరు కానున్నారు.

## ఈ నెల 22, 23 తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్

అమరావతి,అక్టోబర్14,(నిజం చెపుతాం) ఈ నెల 22, 23 తేదీల్లో అమరావతి డ్రోన్ సమ్మిట్ నిర్వహించనున్నారు. ఈ మేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో ఈ జాతీయ స్థాయి సదస్సును రెండ్రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ దిశగా ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి.ఈ జాతీయ సెమినార్ నిర్వహణను ఏపీ డ్రోన్ కార్పొరేషన్ నిర్వహిస్తుండగా.... భాగస్వామిగా డ్రోన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా వ్యవహరించనుంది.వ్యవసాయం, వైద్య, ఆరోగ్య, పట్టణ ప్రణాళిక, శాంతిభద్రతలు, వస్తు ఉత్పత్తి అంశాల్లో డ్రోన్ల వినియోగం, అందుకు తగిన విధాన రూపకల్పనపై ఈ సదస్సులో ప్రధానంగా చర్చించనున్నారు. వాణిజ్యపరంగానూ డ్రోన్ల వినియోగాన్ని పెంచడం, డ్రోన్ సిటీ ఏర్పాటుకు సంబంధించిన రోడ్ మ్యాప్ రూపకల్పనపై ఈ సదస్సులో దృష్టి సారించనున్నారు.

## ముత్యాలమ్మ ఆలయం ఘటన పై తీవ్రంగా స్పందించిన కేటీఆర్



- ఇలాంటి దుర్మార్గులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్

హైదరాబాద్,అక్టోబర్14,(నిజం చెపుతాం) సికింద్రాబాద్‌లోని మోండా మార్కెట్ సమీపంలోని కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహం పట్ల దారుణంగా ప్రవర్తించిన ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ అంశంపై ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఈ ఘటనను ఆయన ఖండించారు.సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపై జరిగిన దాడి తీవ్రకలకలం రేపుతోందని పేర్కొన్నారు. ఇలాంటి తెలివితక్కువ చర్యలు మన హైదరాబాద్ నగరం సహనశీలతకు మచ్చను తీసుకు వస్తాయన్నారు. ఇలాంటి దుర్మార్గానికి పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గత నెల రోజులుగా శాంతిభద్రతలు దిగజారుతున్నాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు.ఏం జరిగింది?సికింద్రాబాద్ కుమ్మరిగూడలో ముత్యాలమ్మ ఆలయంలో ఓ దుండగుడు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేశాడు. ఈ విషయం తెలియడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో ఆలయం వద్దకు చేరుకున్నారు. స్థానికులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో పోలీసులు భారీగా మోహరించారు. విగ్రహాన్ని ధ్వంసం చేసేముందు నిందితుడు ఆలయం గేట్‌ను కాలితో తన్ని లోపలకు వెళ్లాడు. ఇందుకు సంబంధించిన వీడియోలు సీసీ కెమెరాలో నిక్షిప్తమయ్యాయి.

## ఉక్కు పిడికిలితో సమాధానం చెప్తాం

**- మంత్రి కొండా సురేఖ**



హైదరాబాద్,అక్టోబర్14,(నిజం చెపుతాం) మంత్రి కొండా సురేఖ వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. తాజాగా వరంగల్ జిల్లా గీసుకొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ కు వెళ్లి సిఐ కుర్చీలో కూర్చున్న ఘటనతో పాటు, తన అనుచరులను విడిపించుకోవాలని హుకుం చెలాయించిన సురేఖకు పరాభవం ఎదురైందని వరంగల్ జిల్లాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.ఈ క్రమంలో తాజా పరిణామాలపై మంత్రి కొండా సురేఖ స్పందించారు.వారిని హెచ్చరించిన మంత్రి కొండా సురేఖకాంగ్రెస్ కార్యకర్తలు కొండ అనుచరులను అణచివేయాలని చూస్తే ఊరుకోబోమని ఉక్కు పిడికిలితో సమాధానం చెబుతామని రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిన్న రాత్రి గీసుకొండ పోలీస్ స్టేషన్ కు తన రాకను ఉద్దేశించి కొందరు వ్యక్తులు చేస్తున్న దుష్ప్రచారాన్ని కొండా సురేఖ ఖండించారు. గీసుకొండ పోలీస్ స్టేషన్లో ఏదో జరిగిందని తప్పుగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.పోలీస్ స్టేషన్ కు వెళ్తే తప్పా కొండ కుటుంబం అంటే గిట్టని కొందరు వ్యక్తులు నీతిమాలిన పనులు చేస్తున్నారని ఆమె మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని ప్రాణప్రదంగా భావించే తమ పైన బురద చల్లడం ఎంతవరకు సమంజసం అంటూ ప్రశ్నించారు. తన అనుచరులను గీసుకొండ పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని, తెలిసి అక్కడికి వెళ్లానని ఇందులో తప్పేముందో చెప్పాలని ప్రశ్నించారు. ఏం జరిగిందో తెలుసుకోవడానికి స్టేషన్ కు వెళ్లానని చెప్పిన కొండా సురేఖ అంతకుమించి అక్కడ ఏమీ జరగలేదని వివరించారు.కొండా సురేఖ వర్సెస్ రేవూరి ప్రకాష్ రెడ్డితమ అనుచరులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. కాగా మంత్రి కొండా సురేఖ వర్సెస్ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు కొనసాగుతుంది. దసరా పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఫోటో పెట్టలేదని, ధర్మారం గ్రామంలోరేవూరి ఫ్లెక్సీలను చించి వేశారని రేవూరి వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తెలంగాణలో మద్యం అమ్మకాలు మరోసారి రికార్డు



హైదరాబాద్,అక్టోబర్14,(నిజం చెపుతాం) తెలంగాణలో మద్యం అమ్మకాలు మరోసారి రికార్డు స్థాయిలో జరిగాయి. దసరా పండుగ నేపథ్యంలో రాష్ట్రంలో మద్యం ఏరులై పారింది. పండుగ పది రోజుల్లో రాష్ట్రంలో దాదాపుగా వెయ్యి కోట్ల మేర మద్యం విక్రయాలు జరిగాయి.బార్లు, మద్యం దుకాణాలతో పాటుగా పబ్ లలోనూ భారీగా అమ్మకాలు పెరిగాయి. దీంతో ఖజానాకు మద్యం భారీగా ఆదాయం తెచ్చి పెట్టింది. హైదరాబాద్ నగరంలోనే భారీగా అమ్మకాలు జరిగినట్లు అధికారులు తేల్చారు. మద్యం లెక్కలిలారాష్ట్రంలో 2,260మద్యం దుకాణాలు, 1,171బార్, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్ ల లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. ప్రతీ ఏటా దసరా వేళ తెలంగాణలో మద్యం అమ్మకాలు భారీగా ఉంటాయి. ఈ సారి అదే అంచనాతో ముందుగానే ఎక్సైజ్ శాఖ భారీగా మద్యం నిల్వలను సిద్ధం చేసింది. అదే విధంగా ఆర్డర్లు వచ్చాయి. బార్లు, మద్యం దుకాణాలు భారీగా స్టాక్ ను మెయిన్ టెయిన్ చేసాయి. దసరా ప్రారంభానికి ముందు నుంచే అమ్మకాల కిక్కు మొదలైంది. 2024సెప్టెంబర్ 30వరకు 2,838.92కోట్ల అమ్మకాలు జరిగాయి.వెయ్యి కోట్ల అమ్మకాలుఅక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వతేదీ వరకు రూ 1,057.42 కోట్ల మేర విలువైన 10.44 లక్షల కేసుల లిక్కర్ విక్రయాలు జరిగినట్లు లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. అదే విధంగా 17.59 లక్షల బీర్ల కేసులు అమ్మకాలు జరిగాయి. అమ్మకాల్లో రంగారెడ్డి జిల్లా ముందుండగా, కరీంనగర్, నల్లగొండ, వరంగల్ జిల్లాలు ఆ తర్వాత స్థానాల్లో ఉన్నాయి. పండగ చివరి మూడు రోజులు అంతకు మించి అన్నట్లుగా అమ్మకాలు జరిగాయి. ఎక్సైజ్ డిపోల నుంచి రూ 205.42 కోట్ల మేర విలువైన మద్యం రిటైల్ దుకాణాలకు చేరింది. అందులో లిక్కర్, బీర్ల అమ్మకాలు పోటీ పడ్డాయి.ఖజానాకు ఆదాయంఇక..పండుగ చివరి రోజైన శనివారం, ఆదివారం నాడు రెట్టింపు స్థాయిలో అమ్మకాలు జరిగినట్లు లెక్కలు తేల్చాయి. మొత్తంగా ఈ 11 రోజుల్లో తెలంగాణలో దాదాపు గా వెయ్యి కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగినట్లు అబ్కారీ అధికారులు చెబుతున్నారు. దీని ద్వారా అనూహ్యంగా రాష్ట్ర ఖజనాకు మద్యం అమ్మకాల ద్వారా తక్కువ వ్యవధిలోనూ భారీగా ఆదాయం సమకూరింది.

## పి యు పి ఐ లో ఇఫ్ట్ విలీన సభ పోస్ట్ఆవిష్కరణ



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొడదాం.
ఎస్కే.సయ్యద్ హుస్సేన్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షుల
సూర్యాపేట్ అక్టోబర్ 14 ప్రతినిధి నిజం చెపుతాం

ప్రపంచవ్యాప్తంగా కార్మిక వర్గంపై దాడి తీవ్రతరం అవుతుందని, ఆయా దేశాల ఆర్థిక సంక్షోభ పర్యవసానాలు శ్రమ శక్తులపైనే తమ ప్రతాపం చూపిస్తున్నాయని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ అన్నారు.లిఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ లెనిన్ నగర్ లో అక్టోబర్ 20న హైదరాబాద్ లో జరిగే టియుసిఐ లో ఐఎఫ్టియు విలీన సభ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిందన్న దేశాలు సైతం పాలకవర్గాలు ప్రజలపై, కార్మికులపై దోపిడిని అణచివేతను పెంచుతున్నాయని, గ్లోబలికరణ ప్రపంచీకరణ,ప్రైవేటీకరణ తర్వాత యాజమానులు కంపెనీనీ ఇష్టారాజ్యంగా వ్యవరిస్తున్నాయి అన్నారు. కార్మికులు, ఉద్యోగులను రాష్ట్ర ప్రభుత్వానికి కాకుండా కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిలో నియమించుకుంటున్నారు అన్నారు.అభివృద్ధి అని ఇంత గొంతు చించుకుంటున్న పెట్టుబడిదారులు పెట్టుబడి కేంద్రీకరణ తప్ప మరొకటి లేదు అన్నారు.కార్మికులు అభద్రత భావంతో కూటికోసం కోటి తిప్పలుగా మారిపోయింది ఇలాంటి పరిస్థితి ఉన్నది ఈ స్థితిలో కార్మికులు ఐక్య ఆందోళన నిర్వహించవలసిన అవసరం ఉందన్నారు.అందుకే గత 40 సంవత్సరాల్లో ఐఎఫ్టియు కింద అనేక కార్మిక పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులను కాపాడుకున్నటువంటి పరిస్థితి ఉందన్నారు.అక్టోబర్ 20న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు ఈ వీలిన సభలో కార్మిక సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎస్కే.సయ్యద్, పుప్పాల అంజయ్య, గులాం హుస్సేన్, పాల్వాయి రాములు,మోహన్, ఉపేందర్, ప్రసాద్, నారాయణ, రమేష్, జలెందర్,సైదులు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసవి, వనితా క్లబ్ల నూతనగవర్నర్ గా ఎంపికైన రాచకొండ విజయలక్ష్మీ



నేరేడుచర్ల, అక్టోబర్ 14 (నిజం చెపుతాం న్యూస్):

వాసవి, %ు%వనితా క్లబ్ ల గవర్నర్గా 2025 సంవత్సరానికి నేరేడుచర్ల పట్టణానికి చెందిన రాచకొండ విజయలక్ష్మీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆమె సోమవారం విలేకర్ల సమావేశంలో తెలిపింది. వాసవి క్లబ్ అంతర్జాతీయ ఎగ్జిక్యూటివ్ ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ, మాజీ గవర్నర్ వంగవీటి గురుమూర్తి అధ్యక్షతన మట్టపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ప్రస్తుతం వైస్ గవర్నర్గా బాధ్యతలు -నిర్వహిస్తున్నానని. గతంలో మొట్టమొదటిగా నేరేడుచర్ల వనితా క్లబ్ అధ్యక్షురాలిగా పదవీ బాధ్యతలు నిర్వహించానని. అనంతరం జోన్ చైర్మన్ గా, రీజియన్ చైర్మన్ , ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్గా, డ్రిస్టిక్ క్యాబినెట్ కోశాధికారిగా, వికాస జిల్లా శాఖ అధ్యక్షురాలిగా, ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షురాలుగా, జిల్లా కార్యదర్శిగా పని చేసినట్లు తెలిపారు. 2013 సంవత్సరంలో ఉత్తమ మహిళా వ్యాపారవేత్త అవార్డు, వైశ్య గురురత్న అవార్డును సాధించినట్లు పేర్కొన్నారు. జిల్లాలోని వాసవి, వనితా క్లబ్బులకు అంతర్జాతీయంగా మంచి గుర్తింపు తీసుకవచ్చే విధంగా పని చేస్తానని అన్నారు. ఆమె గవర్నర్గా ఎంపిక కావడం పట్ల స్థానిక ఆర్యవైశ్య సంఘం, వాసవి, %ు% వనితా క్లబ్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా సూపర్ బజార్ అధ్యక్షురాలుగా తోట సులోచన ఎంపిక పట్ల హర్షం



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 14 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల ఆదర్శ మహిళా సూపర్ బజార్ నూతన కమిటీని సోమవారం రోజున జిల్లా అధికారుల సమక్షంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆర్యవైశ్య ముద్దుబిడ్డ తోట సులోచన, ఉపాధ్యక్షులుగా నాగమ్మ తోపాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు మాట్లాడుతూ సూపర్ బజార్లో నూతన సభ్యత నమోదు తోపాటు, అభివృద్ధిలో పాలు పంచుకొనుటకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్ బజార్ సంఘ సభ్యులు కొండ సరిత తాటి విజయమ్మ ఓరుగంటి సుశీల సంకినేని స్వరూప అంబటి రామ తార అంబటి బిక్షం అంబటి రాములు శ్రీను అంబటి గీత గట్టు హేమలత తదితరులు పాల్గొన్నారు

## అరవింద డిగ్రీ కళాశాలను బంద్ చేసి నిరసన తెలుపుతున్న యజమాన్యం...




డిగ్రీ కళాశాలలు నిరవధిక బంద్.
నేరేడుచర్ల అక్టోబర్ 14 (నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల, రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ సకాలంలో విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాల యజమాన్యం (టిపిడిపిఎంఎ) పిలుపులో భాగంగా సోమవారం పట్టణంలోని న్యూ అరవింద డిగ్రీ కళాశాలను బంద్ చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో సుమారు 50వేల మంది ఉద్యోగుల కుటుంబాలు ఉపాధి కోల్పోయి వీధిన పడే పరిస్థితి నెలకొన్నది అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రైవేటు కళాశాలల విద్యార్థులు, యాజమాన్యాలు కీలక పాత్ర పోషించామని, ఉద్యమం చేసి సాధించుకున్న రాష్ట్రంలో కళాశాలలు మూతపడే పరిసిథతి రావడం చాలా దారుణమని అన్నారు. వెంటనే ఫీజ్ రియంబర్స్మెంట్స్ను విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు సైదిరెడ్డి, వెంకటేశ్వర్లు, లింగారెడ్డి, ఆంజనేయులు, సతీష్, శ్రీదర్, శ్రీనివాస చారి, నాగప్రసాద్, నగేష్ తదితరులు ఉన్నారు.

## కబడ్డీ పోటీలు ఐక్యతను పెంపొందిస్తాయి



తుంగతుర్తి ప్రతినిధి అక్టోబర్ 14 నిజం చెపుతాం

దసరా పండుగను పురస్కరించుకొని రావులపల్లి ఎక్స్ రోడ్ తండాలో రెండు రోజులపాటు గుగులోతు రామకృష్ణ రాజశేఖర్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలునిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా గెలుపొందిన టీములకు ప్రథమ బహుమతి జి సికిందర్ రెండవ బహుమతి జి వెంకటేష్ మరియు బెస్ట్ రైడర్ గా జి అర్జున్ బెస్ట్ రౌండర్ గా జి సుధాకర్ కు యూనియన్ బ్యాంకు ఉద్యోగి రాజశేఖర్ ద్వారా బహుమతులు అందజేయడం జరిగింది.కార్యక్రమంలో సోమన్న. జగదీష్ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పశువులకు గాలి కుంట వ్యాధి టీకాలు వేయబడును

ఈనెల 15 నుంచి పశు వైద్య అధికారులతో టీకాలు వేయబడును.
నేరేడు చర్ల అక్టోబర్ 14/నిజం చెపుతాం న్యూస్:

నేరేడుచర్ల మండలంలో అన్ని గ్రామల్లోని పశువులకు నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం కమలానగర్ పాత నేరేడుచర్ల నర్సాయిగూడెం రైతులకుఈనెల 15 నుంచి పశువులకు ఆవులకు గేదెలకు దూడలకు ఉచిత గాలికుంటు టీకాలు వేయనున్నట్లు నేరేడుచర్ల మండల ఇంచార్జి పశువైద్యాధికారి రవినాయక్ సోమవారం తెలిపారు. పశువైద్య సిబ్బందిని 3 బృందాలుగా ఏర్పాటు చేసి టీకాలు వేయనున్నట్లు తెలిపారు. మండలంలో సుమారు 10వేలు ఆవులు, గేదెలు, వాటి దూడలు, దుక్కిటెద్లు తదితరాలు ఉన్నాయని వాటికి టీకాలను గ్రామాల వారిగా వచ్చే నెల 15వరకు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అర్హులైన పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చి, మాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి
సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 14 నిజం చుపుతా%శీ% న్యూస్

జిల్లా కేంద్రంలోని కుడ కుడ లో నివసిస్తున్న పేదల ఇళ్ల స్థలాలకు పట్టాలు ఇవ్వాలని,మాపై మా పార్టీపై పనిగట్టుకొని కొందరు కిరాయి వ్యక్తులు,వారి వెనుక ఉండి నడిపిస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి నిలువ నీడలేని నిరుపేదలకు మా పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాల కోసం గుడిసెలేసి అనేక నిర్బంధాలు, కేసులు ఎదుర్కొని పోరాటం చేస్తుంటే 2022లో కొందరు గత అధికార పార్టీ నాయకులు మాపై, మహిళలపై దాడులు చేయించి పేదలకు ఇంటి స్థలాలు రాకుండా అడ్డుకున్నారు అన్నారు. ఈ ప్రభుత్వ భూమిని మాజీ మంత్రి జగదీష్ రెడ్డి రెడ్డి కమిటీ హాల్ కు రాస్తే నోరు విప్పని వారు, తిరిగి అదే భూమిలో పేదల గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే వారికి ఇంటి పట్టాలు వస్తాయి అనే ఉద్దేశం తోటి కొందరు రాకుండా అడ్డుకునేందుకు అనేక ప్రయత్నాలు చేస్తూ మా మీద మా పార్టీ మీద చెడు ప్రచారం చేస్తున్నారు అన్నారు. ఈ విషయమై ఎంక్వయిరీ చేయించి మా పైన చెడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా యుద్ధ ప్రాతిపదికన ఎంక్వయిరీ చేయించి అర్హులైన పేదలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ కోరడం జరిగింది. కలెక్టర్ స్పందించి చెడు ప్రచారం చేసే వారి పైన చర్యలు తీసుకుంటామని,త్వరలోనే అర్హులైన వారికి పట్టాలిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ పట్టణ కార్యదర్శి ఎస్కె గులాం హుస్సేన్, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఎస్కె సయ్యద్ హుస్సేన్,పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగయ్య,ఎస్కె.సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా కోశాధికారి జయమ్మ, సహాయ కార్యదర్శి సంతోషి,పద్మ,గౌరమ్మ, పద్మ, మోహన్,అంజయ్య,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుల గణన పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



హుజూర్ నగర్ అక్టోబర్ 14 నిజం చెపుతాం
హర్షం వ్యక్తం చేసిన బీసీ నేత ధనుంజయ నాయుడు

తెలంగాణ రాష్ట్రంలో కుల గణన చేపట్టాలన్న సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడుఅన్నారు. సోమవారం నాడు హుజూర్ నగర్ లోని సిపిఐ కార్యాలయం అనుమాల లింగయ్య భవన్ లోరైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు మామిడి నరసయ్య మరియు అంజయ్యలతో కలసి పాత్రికేయులతో మాట్లాడుతూ కులగణన చేపట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 18 జారీ చేయడం అనేది బీసీల విజయంగా భావిస్తున్నామని, గత అనేక దశాబ్దాల కాలంగా బీసీ కుల గణన చేపట్టి జనాభా దామాషా పద్దతుల్లో ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రాజకీయ రిజర్వేషన్ తో పాటు బడ్జెట్లో కూడా అంతే నిష్పత్తిలో నిధులు కేటాయించాలని పలు బీసీ సంఘాలు విభిన్న రూపాల్లో ఆందోళన చేసిన ఫలితంగా ఇది సాధ్యమైంది ఆయన అభిప్రాయపడ్డారు. బిజెపి పార్టీ పచ్చి బీసీ వ్యతిరేక పార్టీ అని ఆయన తీవ్రంగా విమర్శించారు.

## జి ఎన్ సాయిబాబా సంతాప సభ



కోదాడ,అక్టోబర్ 14(నిజం చెపుతాం)

జన చైతన్య వేదిక పూర్వ ప్రస్తుత పిడిఎస్యు నాయకులు ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని ఎమ్మెస్ కళాశాలలో ప్రపంచ మేధావి పౌరహక్కుల నాయకులు జి ఎన్ సాయిబాబా సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జనచైతన్య వేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వరరావు చిన్ని కో కన్వీనర్ బంగారు నాగమణి మాట్లాడుతూ రాజ్య హింసకు వ్యతిరేకంగా ఆదివాసుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన సాయిబాబా చేయని నేరానికి 10 సంవత్సరాలు కఠిన కారాగారా శిక్షణ అనుభవించారు 90 శాతం అంగవైకల్యం ఒకవైపు మరోవైపు అనారోగ్య సమస్యలు వెంటాడుతున్న సమాజ మార్పు కోసం రాజ్యహింసకు గురైన ప్రజల న్యాయం కోసం జరిగిన పోరాటంలో పాల్గొని అండగా నిలిచారని గుర్తు చేశారు.తొలుత సాయిబాబా చిత్రపటానికి పూల మాసం వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో పందిరి నాగిరెడ్డి, విజయకుమార్, రాపర్తి రామ నరసయ్య, బడుగుల సైదులు, అరుణోదయ, జిల్లా అధ్యక్షులు ఉదయగిరి రాయపూడి వెంకటనారాయణ, నారపు రాజు, హరికిషన్ రావు, ఎస్.కె మస్తాన్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్ధిక సహాయం



-పెన్ పహాడ్ అక్టోబర్ 14 నిజం చెపుతాం:

తమతో కలిసి చదువుకున్న తమ బాల్యమిత్రుడు అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబానికి బాల్యమిత్రులు అండగా నిలిచారు. మండల పరిధిలోని దోసపహాడ్ గ్రామానికి చెందిన సద్దల తిరుపతి ఇటీవల అనారోగ్యంతో మరణించగా తనతో అన్నారం పాఠశాలలో కలిసి పదవ తరగతి చదువుకున్న 1995-96 బ్యాచ్ మిత్రులు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా రూ.36 వేలు, 50 కేజీల బియ్యం సోమవారం అందించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు వెంకన్న, నాగయ్య, నగేష్, కృష్ణ, ఉపేందర్ రెడ్డి, జానకిరాములు, ప్రభాకర్, ఉపేంద్ర, మంగమ్మ, శిరీష, వసంత, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనం లో ఏర్పాటు చేసిన (ధమ్మ విజయ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పటేల్ రమేష్ రెడ్డి



ఈ సందర్భంగా పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ... సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 14 నిజం చెపుతా%శీ% న్యూస్ తెలంగాణ పర్యాటకాభివృద్ధి సంస్థ, దేశంలోనే మరెక్కడా లేనటువంటి అద్భుతమైన బౌద్ధవారసత్వ కేంద్రంగా, నాగార్జునసాగర్లో నిర్మించిన బుద్ధవనం వద్ద ఈరోజు ధమ్మ దీక్షా వేడుకలను నిర్వహించడం నాకెంతో సంతోషాన్ని కలిగిస్తుంది అని అన్నారు.ఆచార్య నాగార్జునుడు నడయాడిన నల్లగొండ లో జరిగిన ఈ ప్రదేశంలో, బుద్ధభగవానుని ధర్మాన్ని ఆచరించిన అశోక చక్రవర్తి 2300 సం?ల క్రితం బౌద్ధాన్ని స్వీకరించి, యుద్ధాలు వద్దు, బౌద్ధం ముద్దని, ఇక మీదట నేనూ, నా సంతానం, ధమ్మ విజయానికే కృషితో పాటు శాసనాలను నిర్వహించి విజయదశమి రోజున భారత దేశాన్ని ధృవీకరిస్తూ, విజయదశమి రోజున ఆచార్య నాగార్జునుడు, నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్, బౌద్ధ ధర్మదీక్ష తీసుకొన్న రోజైన అక్టోబరు 14న ధమ్మదీక్ష దినంగా బుద్ధవనంలో జరుపుకుంటున్న ఈ ఉత్సవాల్లో విశిష్ట అతిథిగా పాల్గొనడం నాకు మరింత ఆనందాన్ని ఇస్తుంది. సందర్భంగా బుద్ధభగవానుని బోధనలు, అశోకుని ధమ్మ విజయ నిర్ణయం, అంబేద్కర్ ధమ్మ దీక్ష స్వీకరణ, మనకు ఆదర్శం, ఆచరణీయం కావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి టూరిజం కార్పొరేషన్ ఎండీ ప్రకాష్ రెడ్డి నిజామాబాద్ ధమ్మ రక్షిత బంతే మోక్షానంద మోర్తాడ్, నాగ్యాంగ్ జుగ్నీ ప్రధాన సన్యాసి బైల్కుప్పే, మైసూర్, కర్ణాటక, మహాబోధి బుద్ధవిహారం, మహేంద్ర కొండలు, సికింద్రాబాద్ నుండి గినావంశ బంతే మరియు ఇతర మోకులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం, ప్రత్తి కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి



మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పర్యటనలు చేయాలి
గ్రామాలలో, మున్సిపాల్టీలలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి
జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 14 నిజం చెపుతాం న్యూస్

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత తో కలిసి కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వారం రోజుల్లో ప్రతి మండలంలో సన్న రకం వడ్లకి, దొడ్డు రకం వడ్లకి విడివిడిగా ఒక్క కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని 15 రోజులలో అన్ని కొనుగోలు ప్రారంభించాలని కలెక్టర్ అన్నారు.జిల్లా లో ప్రతి కొనుగోలు చేయుటకు ఏడు మిల్లులు ఏర్పాటు చేయటం జరిగిందని అన్ని మిల్లులకి సూచనలు ఇవ్వటం జరిగిందని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయటానికి అధికారులు చూడాలని తెలిపారు.జిల్లా లో ఎక్కువ వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు కాబట్టి అధికారులు ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలని ఏమైనా కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరిగితే అధికారులపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని కలెక్టర్ ఆదేశించారు. తేమ కొలిచే యంత్రాలు, పాడి క్లీనర్స్ లను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని మార్కెటింగ్ అధికారులకు సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాలలో కనీస మౌళిక వసతులు, టార్పలీన్ పట్టాలు ఏర్పాటు చేయాలని డి ఆర్ డి ఎ పిడి కి సూచిం చారు్ో డిఆర్ డిఎ పిడి వివి అప్పారావు, డిపిఓ నారాయణ రెడ్డి,డియంహెచ్ ఓ కోటాచలం, డిఈఓ అశోక్, డిసిఓ పద్మ, డిఎఓ శ్రీధర్ రెడ్డి,సంక్షేమ అధికారులు శంకర్, లత,జగదీశ్వర్ రెడ్డి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మకు నివాళులర్పించిన సూర్యాపేట మున్సిపల్ చైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్



సూర్యాపేట్ ప్రతినిధి అక్టోబర్ 14 నిజం చెపుతా%శీ% న్యూస్

సూర్యాపేట పట్టణంలోని స్థానిక 23 వ వార్డుకు చెందిన స్వతంత్ర సమరయోధులు కీర్తిశేషులు బొల్లెద్దు వెంకట్ రాములు సతీమణి బొల్లెద్దు తిరుపతమ్మ మృతి చెందిన విషయం తెలుసుకొని వారి గృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ దంపతులు కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల హెతుబద్ధికరణపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం



జిల్లాలో 4 నూతన పోలింగ్ కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు.

జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత

సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్ 14 నిజం చెపుతా%శీ% న్యూస్

పోలింగ్ కేంద్రాల హెతుబద్ధీకరణ, మార్పులు చేర్పులపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్పెషల్ సమ్మరి రివిజన్ 2025 లో భాగంగా జిల్లాలోని తుంగతుర్తి నియోజకవర్గం లో 01 పోలింగ్ కేంద్రం, హుజూర్ నగర్ నియోజకవర్గం లో 3 నూతన పోలింగ్ కేంద్రాలు మొత్తం 4 నూతన పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయుటకు రాజకీయ పార్టీల ప్రతినిధుల సూచనలమెరకు ప్రతిపాదనలు పంపుతున్నామని తెలిపారు. 89-హుజూర్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం లో గతంలో 308 పోలింగ్ కేంద్రాలు ఉండగా నూతనంగా మేళ్లచెర్వు మండలం దుబ్బాతండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కోరకు, చింతలపాలెం మండలం వజీనేపల్లి లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కోరకు, గరిడేపల్లి మండలం లో చిన్న గారకుంట తండా లో ఒక నూతన పోలింగ్ కేంద్రం కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని అలాగే రెండు పోలింగ్ కేంద్రాల లొకేషన్స్ మార్పులు చేయటం కోరకు ప్రతిపాదనలు పంపడం జరుగుతూందనిద తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్ డి ఓ లు శ్రీనివాస్ లు,వేణు మాధవ్,ఎలక్షన్ సూపరిటీడెంట్ శ్రీనివాస రాజు,సూర్యాపేట తహసీల్దార్ శ్యామ్ ప్రసాద్ రెడ్డి,కోదాడ తహసీల్దార్ వాజీద్, హుజూర్ నగర్ తహసీల్దార్ నాగేందర్ , తుంగతుర్తి తహసీల్దార్ దయానందం ,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు, బి ఆర్ ఎస్ ప్రతినిధి సత్యనారాయణ, బి జే పి నుండి హబీద్, బి ఎస్ పి నుండి స్టాలిన్, వై ఎస్ ఆర్ సి పి నుండి రమేష్, ఎలక్షన్ డి టి వేణు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ ఉపేందర్ యాదవ్‌ని సన్మానించిన జెల్లా పరమేష్ గౌడ్



రాజాపేట,అక్టోబర్ 14(నిజంచెపుతాం)

రాజాపేట ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ ని బేగంపేట గ్రామా చెందిన సామాజికవేత్త జెల్లా పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఎస్ఐ ఉపేందర్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్ మరియు అసోసియేషన్ సభ్య సకినాల రాజు,జెల్లా ప్రణీత్,ప్రదీప్, నరేష్,ప్రహ్లద్,తోట శివ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## ఎస్ఐ ఉపేందర్ యాదవ్ ని సన్మానించిన జెల్లా పరమేష్ గౌడ్



రాజాపేట,అక్టోబర్ 14(నిజంచెపుతాం)

రాజాపేట ఎస్ఐ నాగుల ఉపేందర్ యాదవ్ ని బేగంపేట గ్రామా చెందిన సామాజికవేత్త జెల్లా పరమేష్ గౌడ్ ఆధ్వర్యంలో దుర్గ భవాని యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం ఎస్ఐ ఉపేందర్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ప్రకాష్ మరియు అసోసియేషన్ సభ్య సకినాల రాజు,జెల్లా ప్రణీత్,ప్రదీప్, నరేష్,ప్రహ్లద్,తోట శివ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్14,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,ని కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాదులో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిసిబిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి,చిమిరియాల మాజీ సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి,రమేష్ గౌడ్,తదితరులు,పాల్గొన్నారు.

## దుర్గాదేవిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణారెడ్డి



సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్14,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వివేకానంద యువ కేంద్రం వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవిని కాంగ్రెస్ పార్టీ నాయకులు మునగాల రమణ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వివేకానంద యువకేంద్రం వారు రమణారెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లబోతు సురేష్ యాదవ్,కడారి వినయ్,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## నేటి అఖిలపక్ష సదస్సుకు తరలి రండి



సింగిరెడ్డి మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు

రామన్నపేట అక్టోబర్ 14 (నిజం చెపుతాం)

మండల కేంద్రంలో రైల్వే స్టేషన్ కు ఆనుకోని ఆదాని ఏర్పాటు చేయతలపెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని అడ్డుకోవడం కోసం ఈరోజు ఉదయం 10 గంటలకు రామన్నపేట మండల కేంద్రంలోని రహదారి బంగా వద్ద నిర్వహించే అఖిలపక్ష సదస్సును జయప్రదం చేయడానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి మల్లారెడ్డి ఒక ప్రకటనలో కోరారు. కాలుష్యం వెదజల్లే ఈ పరిశ్రమ వల్ల పర్యావరణంతో పాటు ప్రాణకోటికి ప్రమాదం పొంచి ఉందన్నారు. ఆరంభంలోనే అడ్డుకుంటే పరిశ్రమ ఏర్పాటు నిలిచిపోతుందని లేని పక్షంలో ఒక్కసారి పరిశ్రమ ఏర్పాటు అయితే దానిని మనం ఏమి చేయలేమని, ప్రజలందరూ గ్రహించాలని ఆయన కోరారు. మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, మహిళా కాంగ్రెస్, ఎస్సీ సెల్, మైనార్టీ సెల్, ఎస్టీ సెల్, కిసాన్ సెల్ నాయకులు అధిక సంఖ్యలో అందరూ పాల్గొనాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో దుర్గాదేవి నిమజ్జన వేడుకలు



రాజాపేట,అక్టోబర్ 14(నిజంచెపుతాం) రాజాపేట మండలంలో వివిధ గ్రామాల్లో దుర్గాదేవి నిమజ్జనం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. రఘునాధపురం గ్రామంలో రామాలయం వద్ద ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపంలోభక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్గాదేవి విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పెట్టి శోభాయాత్ర నిర్వహించగా, మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. దూది వెంకటాపురంలో యువసేన 2001 ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపం వద్ద బుర్రకథ, భాగవతం వంటి గ్రామీణ కళాకారులనుఘనంగా సన్మానించారు. అనంతరం విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సేల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగె పెంటయ్య గౌడ్, బల్ల యాదవ్,బింగి రమేష్, వస్పరి మహేష్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## యువత తన అమూల్యమైన భవిష్యత్తులను గంజాయి తాగి కోల్పోతున్నారు..



తుర్కపల్లి,అక్టోబర్ 14(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామ చౌరస్తా లో యువకులకు గంజాయి పై అవగాహన సదస్సును ఎస్ఐ తక్యుద్దీన్ నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో యువత తన అమూల్యమైన భవిష్యత్తులను గంజాయి తాగి కోల్పోతున్నారని అన్నారు. ఈ విషయంలో పిల్లల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. తమ పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతుల్లోనే ఉందని అన్నారు. ఏదైనా అవసరమైతే తనకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆధ్వర్యంలో శత ఘటాభిషేకం

సంస్థాన్ నారాయణపురం,అక్టోబర్14,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలంలోని శ్రీ అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆశ్రమ నిర్వాహకులు శంకరనంద స్వామి ఆధ్వర్యంలో సోమవారం రోజున శతగటభిషేకాన్ని ప్రాచీన శివాలయం నుండి స్థానిక చౌరస్తా రామాలయం వరకు గ్రామ మహిళలచే అన్నపూర్ణేశ్వరి ఆశ్రమంలో కార్యక్రమాన్ని చేయడం జరిగింది. అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్.కె హాస్పిటల్ ఎండీ డాక్టర్.రాజ్ కుమార్ కు వైద్య రత్న జాతీయ అవార్డు లభించిన సంధర్బంగా ఘనంగా సన్మానించిన యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్టులు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 14(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ ఆర్.కె హాస్పిటల్ అధినేతకు యాదాద్రి భువనగిరి జిల్లా మండలాలు ప్రాంతా పరిధిలోని గ్రామాలలోని పేద ప్రజలకు రోజుకో గ్రామంలో వైద్య శిభిరాన్ని ఆర్.కె హాస్పిటల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి స్థానిక ప్రజలకు వైద్యం అందించడం చాలా గొప్ప విషయం అని ఇట్టి విషయాన్ని తెలుసుకొని వైద్య రత్న జాతీయ అవార్డు వారికి అందించడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్టులు వారిని మర్యాద పూర్వకంగా కలసి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు. డాక్టర్ రాజ్ కుమార్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...వైద్య రత్న జాతీయ అవార్డును మా సేవలు గుర్తించి ఇవ్వడము చాలా సంతోషంగా ఉందని అన్నారు. వైద్య వృత్తి ఎంతో పవిత్రమైన వృత్తి ఎంతో మంది పేదలకు వైద్యం అందిస్తున్నందుకు గర్వంగా ఉందన్నారు, పలు స్వచ్ఛంద కార్యక్రమాలు చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. వైద్య పరంగా అన్ని విధాలుగా వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించడం ద్వారా వారికి ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా జర్నలిస్టులు భువనగిరి శ్రీనివాస్,గడసందుల నాగరాజు,బుగ్గ శ్రీనివాస్,చరణ్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి....జాజుల లింగంగౌడ్ డిమాండ్



మిర్యాలగూడ అక్టోబర్ 14 (నిజం న్యూస్)

వరంగల్ జిల్లా దేశాయిపేట వద్ద ఉన్న సామాజిక తత్వవేత్త మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ధ్వంసం చేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తు పట్టణంలోని సాగర్ రోడ్డులో గల పూలే విగ్రహానికి పాలభిషేకం చేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సంఘసంస్కర్త,బడుగు బలహీన వర్గాల పెన్నిధి తన జీవితాన్ని పేద వర్గాలకు అంకితం చేసిన మహనీయుని విగ్రహాన్ని కూల్చడం మూర?పు చర్యగా జాజుల అభివర్ణించారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భవిష్యత్ లో ఇటువంటివి పునరావృతం గాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి ఎం.డి ఫారూక్,దేవతల సైదులు,నామ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినగర్ కనకదుర్గమ్మ ఆలయంలో మహాకుంభం, ఊరేగింపు కార్యక్రమంలో నల్లమోతు సిద్ధార్థ





మిర్యాలగూడ, అక్టోబర్ 14:(నిజం న్యూస్).

మిర్యాలగూడ పట్టణం శాంతినగర్‌లో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో దేవీ నవరాత్రుల ముగింపు సందర్భంగా మహాకుంభం, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ ప్రత్యేక కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. నల్లమోతు సిద్ధార్థ మాట్లాడుతూ, దేవి కనకదుర్గమ్మ చల్లని దీవెనలు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండి, పంటలు సస్యసమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం మిర్యాలగూడ పట్టణంలో భక్తుల ఉత్సాహాన్ని పెంచింది. సిద్ధార్థ వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఏడవల్లి శ్రీనివాస రెడ్డి, పందిరి వేణు, కొమ్మన పట్టాభిరామ్, తీరంశెట్టి కోటేశ్వరరావు, పొదిల వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు నరసయ్య, శ్రీను, యాదగిరి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి - ఎస్ఎఫ్ఐ డిమాండ్




మిర్యాలగూడ, అక్టోబర్ 14:(నిజం న్యూస్)

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి విద్యార్థుల చదువులు ముందుకు సాగడానికి, గత ప్రభుత్వం పెండింగ్ లో ఉంచిన స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ని వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం మీద డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ను ఉంచుకున్నప్పటికీ, విద్యార్థుల పట్ల అవగాహన చూపించడం లేదని విమర్శించారు.ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాలు, విద్యాశాఖ అధికారులు ప్రయివేటు కళాశాల యాజమాన్యాలతో చర్చలు జరిపి విద్యార్థుల స్కాలర్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి, సమ్మె విరమింపచేయాలని డిమాండ్ చేశారు. కుర్ర సైదా నాయక్ మాట్లాడుతూ, పేద విద్యార్థుల చదువులు కోల్పోకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకపోతే విద్యార్థుల జీవితాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని హెచ్చరించారు. సమ్మె కారణంగా పరీక్షలు కూడా ప్రభావితమవుతాయని, దీంతో విద్యార్థుల చదువులు నిలిచిపోతాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు న్యూమాన్ ప్రసన్న, వీరన్న, సంపత్, మణి నాయక్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## పగిడిమర్రి అనంత చారి కుటుంబాన్ని పరామర్శించిన టిఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ



మిర్యాలగూడ అక్టోబర్ 14 (నిజం న్యూస్)

మిర్యాలగూడ పట్టణం శాంతినగర్ ప్రాంతానికి చెందిన పగిడిమర్రి అనంత చారి ఇటీవలే కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు స్వగృహానికి వెళ్లారు. పగిడిమర్రి నాగేంద్ర చారిని పరామర్శించి, అనంత చారి మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా నల్లమోతు సిద్ధార్థ గారితో పాటు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, తీరంశెట్టి కోటేశ్వరరావు, కుమార్, ఇతర బీఆర్ఎస్ నాయకులు కూడా పాల్గొన్నారు.

## మిర్యాలగూడ టీఆర్ఎస్ పార్టీ యువ నేత నల్లమోతు సిద్ధార్థ చందాల లక్ష్మమ్మ కు నివాళులు



మిర్యాలగూడ, అక్టోబర్ 14:(నిజం న్యూస్).

అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన చందాల అంజి గారి తల్లి చందాల లక్ష్మమ్మ ఇటీవల పరమపదించిన విషయం తెలిసిందే. ఈరోజు ఆమె పెద్దకర్మ వారి స్వగృహం వద్ద కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ టీఆర్ఎస్ పార్టీ యువ నేత నల్లమోతు సిద్ధార్థ గారు చందాల లక్ష్మమ్మ గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ, లక్ష్మమ్మ గారి జీవితంలో కష్టసుఖాలను సమర్థంగా ఎదుర్కొన్న సాధనామూర్తి అని కొనియాడారు.సిద్ధార్థ వెంట డిసిఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్, మాజీ జడ్పిటిసి కుర్రా సేవియా నాయక్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పార్టీ అడవిదేవులపల్లి మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్, మాజీ ఎంపీటీసీ పేర్ల లింగయ్య, మరియు ఇతర బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ పెద్దకర్మలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## కీ.శే. పద్మశెట్టి నారాయణమ్మ గారి దశదినకర్మలో ప్రముఖుల నివాళి



మిర్యాలగూడ అక్టోబర్ 14 (నిజాం న్యూస్)

మిర్యాలగూడ, హనుమాన్ పేటకు చెందిన పద్మశెట్టి కోటేశ్వరరావు గారి తల్లి కీ.శే. పద్మశెట్టి నారాయణమ్మ గారి దశదినకర్మ ఈరోజు అడవిదేవులపల్లి మండలం సత్రశాల వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు గారు, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు గారు పాల్గొన్నారు. వారు నారాయణమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, అల్లుబెల్లి అమరేందర్ రెడ్డి, మిర్యాలగూడ బీఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, మాజీ ఏఎంసీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, రాష్ట్ర నాయకులు అన్నబీమాజు నాగార్జున చారి, మరియు ఇతరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ కరువైన 8గ్రామాలవిలీన ప్రతిష్టంభనపై ప్రభుత్వం ప్రకటన చేయాలి..



--- ప్రత్యేకఅధికారికి వినతిపత్రం అందచేసిన దూసర్లపూడి

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా)అక్టోబర్ 14: విజన్' డాక్యుమెంట్ 2047 ప్రకటించిన కూటమి ప్రభుత్వం విలీన గ్రామ దస్త్రాల అప్పగింత తో కాకినాడ నగర విస్తరణ స్థానిక ఎన్నికల కార్యా చరణ చేపట్టడంలో శ్రద్ధ చేయడం లేదని పౌర సంక్షేమసంఘం సోమవారం నిరసన వ్యక్తం చేసింది. 4 నెలల క్రిందట కూటమి ప్రభుత్వానికి పంపిన లేఖపై ఎటువంటి కార్యాచరణ చేపట్టలేదన్నారు. తూరంగి, ఇంద్ర పాలెం,చీడిగ, రమణయ్యపేట, వలసపాకల, వాకలపూడి, స్వామి నగరం, టీచర్స్ కోలనీ విలీనంలో ప్రభుత్వ గెజిట్ పూర్తి చేసినా, కార్పోరేషన్ పాలనకు గ్రామ దస్త్రాలు అప్ప గించక పోవడం వలన రెండేళ్లుగా ఎన్నికలు జరగని దుస్థితితో, 15 వ ఆర్థికసంఘం నిధులు రూ.20 కోట్లు నిలిచి పోయాయన్నారు. 14ఏళ్లుగా విలీన గ్రామాలకు పంచాయతీ నిధులు దక్కడం లేదన్నారు. రూ.140 కోట్ల మేరకు జనాభా లెక్కల ప్రకారం 8గ్రామాలకు రావాల్సిన నిధులు రావడం లేదన్నారు. విలీనం చేసిన గ్రామాల పట్ల ప్రభుత్వం వహిస్తున్న నిర్లక్ష్యం వలన నిధుల లేమితో లక్ష 25 వేల జనాభాకు వికసిత భారత్ లక్ష్యమైన పౌర సౌకర్యాల కల్పన జరగడం లేదన్నారు. ఈ గ్రామాలు పల్లె పండుగ వారోత్సవాలకు దూరం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. నాలుగున్నర లక్షల జనాభా కలిగిన కాకినాడ జిల్లా కేంద్రంలో నెలకొన్న ప్రతిష్టంభన వలన నగర విస్తరణ జరగడం లేదన్నారు. విలీన గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపించి సత్వర చర్యలు పూర్తి చేయించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణ రాజు కోరారు. తూరంగి వలసపాకల స్పెషల్ ఆఫీసర్ జిల్లా ఉపాధి అధికారి శ్రీనివాస్ కు ఆయన సోమవారం వినతిపత్రం అందజే శారు.

## కాకినాడ మెయిన్ రోడ్, గంజాంవారి వీధి, పెద్ద మసీదువద్ద....జీబ్రా క్రాసింగ్ ఏర్పాటుచేయాలి




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) అక్టోబర్ 14: కాకినాడ మెయిన్ రోడ్ లోని గంజాం వారి వీధి జంక్షన్ (జామియా మసీదు) పెద్దమసీదు వద్ద రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేయాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. సి.ఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సి.ఎం పవన్ కళ్యాణ్, కాకినాడ సిటీ ఎమ్మెల్యే, ఎంపి లకు రిజిస్టర్డ్ లేఖలు పంపించి కలెక్టర్, ఎస్.పి, కమీషనర్ కార్యాలయాల్లో నిర్వహిం చిన గ్రీవెన్స్ లో వినతిపత్రం దాఖలు చేసారు. జాతీయ రహదారిగా వున్న మెయిన్ రోడ్ లో పడమర వైపు న వున్న మసీదుకు తూర్పు వైపు నుండి 90 శాతం మంది ముస్లింలు నమాజ్ కు వస్తారని, తీవ్ర ట్రాఫిక్ లో సీనియర్ సిటిజన్స్ రోడ్డుదాటి వెళ్లడం ప్రమాదకరంగా వుంద న్నారు. ట్రాఫిక్ రూల్స్ ప్రకారం మసీదు వద్ద జీబ్రా క్రాసింగ్ మార్గం కల్పిస్తే తగిన వెసులు బాటు వుంటుందని పౌరసంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు కోరారు.

## సుమిత్రాపురంలో పల్లె పండుగ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



పార్వతీపురం అక్టోబరు 14(నిజం చెపుతాం ప్రతినిధి) : ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు పెద్దఎత్తున కల్పించేందుకు మునుపెన్నడూ జరగని విధంగా గ్రామ పంచాయతీల అభివృద్ధికీ వారంరోజులపాటు నిర్వహించనున్న పల్లె పండుగ వారోత్సవాలను ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర ప్రారంభించారు. సితానగరం మండలంలోని సుమిత్రాపురం గ్రామం నుండి వల్లరగుడబ గ్రామం వరకు రెండు కిలోమీటర్ల పొడవున రెండు కోట్ల రూపాయలతో నిర్మించనున్న బిటిరోడ్డు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో సిసిరోడ్లు, బిటి రోడ్లు, నీటి సంరక్షణ ట్రెంచులు,గోకులాలను పెద్ద ఎత్తున అన్ని గ్రామాల్లో నిర్మించడం జరుగుతుందన్నారు. ఎంజిఎన్ఆర్ఈజి ఎస్ నిధులతో నియోజక వర్గంలో పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. మంచి కార్యక్రమాన్ని రూపు దిద్దిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. వారి అడుగుజాడల్లో వారు రూపకల్పన చేసిన పల్లె పండుగ ద్వారా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు నేడు రాష్ట్రంలో శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి అధ్యక్ష,కార్యదర్శులు పెంట సత్యం నాయుడు, రౌతువేణు గోపాలనాయుడు, ఎంపిడిఓ త్రివిక్రమరావు,తహశీల్దార్ ప్రసన్న కుమార్,పార్వతీపురం టీడీపీ నేతలు గొట్టాపు వెంకటనాయుడు, జి చంద్రమౌళి సీతానగరం పార్వతిపురం గరుగుబిల్లి టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మరో ప్రయత్నంలో ఆ ఐఏఎస్, ఐపీఎస్‌లు...!



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 14: ఏపీ క్యాడర్ కి కేటాయించినా తెలంగాణలో పని చేస్తున్న ఎనిమిది మంది ఐఏఎస్, ఐపీఎస్‌లు.. తెలంగాణ కేటాయించిన ఏపీలో పని చేస్తున్న ముగ్గురు ఐఏఎస్‌లు పదహారో తేదీలోపు కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సి ఉంది. కానీ వారెవరికి స్థానాలు మారడం ఇష్టం లేదు. అందుకే అత్యున్నత స్థాయిలో తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. నేరుగా ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి తమను ఉన్న రాష్ట్రాల్లోనే కొనసాగించేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. గ్రేటర్ హైదరాబాద్ కమిషనర్ గా కీలక స్థానంలో ఆమ్రపాలి ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణలో ఉండాలనుకుంటున్నారు. రిటైర్మెంట్ కు దగ్గరగా ఉన్న ఐపీఎస్ అంజనీకుమార్ కూడా అదే ప్రయత్నంలో ఉన్నారు. ఆలాగే కృష్ణా జిల్లా కలెక్టర్ సృజన తెలంగాణకు వెళ్లేందుకు ఆసక్తిగా లేరు. అందరూ .. తమ స్థాయిలో గట్టి ప్రయత్నాలు చేసుకుంటున్నారు. నేరుగా ప్రభుత్వం ద్వారా ప్రయత్నం చేయడానికి సమయం తక్కువగా ఉంది. పదహారో తేదీ లోపు ఆయా రాష్ట్రాల్లో రిపోర్టు చేయాల్సి ఉంది. అందుకే న్యాయపోరాటం కూడా చేయాలనుకుంటున్నారని సమాచారం. కానీ సోమేష్ కుమార్ విషయంలో ఇప్పటికే కోర్టు స్పష్టమైన తీర్పు వచ్చింది. మిగిలిన వారికి భిన్నంగా తీర్పులు వచ్చే అవకాశం లేదు. అయితే తమ స్థానికత విషయంలో వారు కొత్త వాదనలు వినిపించే అవకాశం ఉంది. యూపీఎస్సీకి దరఖాస్తు చేసిన సమయంలో నమోదు చేసిన అడ్రస్ ఆధారంగా స్థానికత ఖరారు చేశారని.. కానీ తమ అసలు నేటివ్ తాము ప్రస్తుతం ఉన్న రాష్ట్రాలేనని వారు వాదించే అవకాశం ఉంది. మెత్తంగా ఆ ఐపీఎస్, ఆ ఐఎఎస్ లకు కదలడం ఇష్టం లేదు. మరి వారి పవర్ పని చేస్తుందా..వేచి చూడాలి...!

## అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**అధికారులను హెచ్చరించిన జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్**

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 119 అర్జీలు**



పార్వతీపురం, అక్టోబరు 14(నిజం చెపుతాం ప్రతినిధి) :

పీజీఆర్ఎస్ ( ప్రజా సమస్యల పరిష్కార వేదిక )లో వచ్చిన అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ అధికారులను హెచ్చరించారు. వచ్చిన అర్జీలపై తగిన సమాచారం ఇవ్వదగిన అధికారులు మాత్రమే పీజీఆర్ఎస్ కు హాజరు కావాలని అన్నారు. గత వారంలో వచ్చిన దరఖాస్తులపై తీసుకున్న చర్యలు గురించి కలెక్టర్ ఆరా తీశారు. ఎప్పటికపుడు దరఖాస్తులను పరిశీలిస్తూ తక్షణ చర్యలు గైకొనాలని, లేకుంటే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సోమవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పీజీఆర్ఎస్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవతో కలిసి జిల్లా కలెక్టర్ 119 మంది అర్జీ దారుల నుంచి వినతులను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## తీగలు అల్లుకొని వినియోగదారులను అవస్థలు పెడుతున్నాయి..



ఏలూరు అక్టోబర్ 14 ( నిజం పత్రిక ప్రతినిధి): ప్రతి నెల పనులు.. మరమ్మత్తులు, చెట్ల కొమ్మలు తొలగింపు పేరుతో సరఫరా నిలిపివేసే విద్యుత్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని పలు గ్రామాల రైతులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు సక్రమంగా చేయకపోవడంతో, గాలులు, వర్షాల దాటికి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోంది. దెందులూరు మండలం గాలాయి గూడెం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గాలయిగూడెం సబ్ స్టేషన్ పక్కనే గత కొన్ని నెలలుగా విద్యుత్ స్తంభాలకు తీగజాతి పాదులు అల్లుకున్న ట్రాన్స్కో సిబ్బంది వాటిని తొలగించడం లేదని, గాలి గూడెం విద్యుత్ సబ్ స్టేషన్ నుండి సానిగూడెం వెళ్లే దారిలో పలు నియంత్రికలకు పాదులు అల్లుకొని తరచూ విద్యుత్ సరఫరా కు అంతరాయం ఏర్పడుతోందని, అటుగా వెళ్లే వారి కి ప్రమాదం పొంచి ఉందని పాదచారులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే పాదులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ను వివరణ కోరడానికి చరవాణిలో ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

## మరిన్ని మెరుగైన సేవలు అందించాలి



న్యూరోస్టార్ హాస్పటల్ ప్రారంభంలో పలువురి పిలుపు

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 14: న్యూరో రంగంలో మరిన్ని మెరుగైన సేవలు అందించాలి అని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ శ్రీనివాస్ తో సహ ఇతర ప్రముఖులు పిలుపు ఇచ్చారు. ఆదివారం ఉదయం కాకినాడలో ప్రఖ్యాత న్యూరో హాస్పిటల్ అయిన లిన్యూరోస్టార్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ 100 బెడ్ల తో కూడిన రెండవ నూతన భవనాన్ని ఈ దసరా సందర్బంగా 13వ తారీఖు ఆదివారం వీరి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాకినాడ ఎం.పీ ఉదయ్ , ఎమ్మెల్యే కొండబాబు , రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ , రాజకీయ ప్రముఖులు పాల్గొన్నార . ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అధినేత డాక్టర్ అశోక్ కుమార్ , మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ జ్యోతుల , మరియు డాక్టర్ శాస్త్రులు తదితరులు పాల్గొన్నారు. మీడియాతో మేనేజింగ్ డైరెక్టర్ సతీష్ జ్యోతుల మాట్లాడుతూ, న్యూరోస్టార్ హాస్పిటల్ అన్ని రకాల వైద్య సేవలు 24/7 అందించడంలో ఎల్లప్పుడూ ముందుందని అని, గత నాలుగు సంవత్సరాలుగా ఎన్నో రకాల బ్రెయిన్ ట్యూమర్ సర్జరీలు, ఎన్నో రకాల స్ట్రోక్ కేసులు, ముఖా దవడ సంబంధిత గాయాలు, అన్ని రకాల ఆర్తో సర్జరీలు, ప్లాస్టిక్ సర్జరీలు మరియు సాధారణ సర్జరీలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అతి తక్కువ ఖర్చులోనే అత్యాధునిక సేవలు అందించడంలో న్యూరోస్టార్ ఎల్లప్పుడూ ముందుంటుందని అన్నారు. అదే స్ఫూర్తితో ప్రజల ఆశీర్వాదంతో మరొక నూతన భవనం ఏర్పాటు చేసి అందులో 100 బెడ్లు ఏర్పాటు చేయడమైనదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి అధునాతన వైద్యం అందించాలనే ఉద్దేశంతో అత్యాధునిక పరికరాలు (లేటెస్ట్ ఎక్విప్మెంట్స్) ఏర్పాటు చేసి ఆరు ఆపరేషన్ థియేటర్స్, 40 ఐసియు బెడ్స్, సిటి స్కాన్ లాంటి అడ్వాన్స్ ఎక్విప్మెంట్స్ పొందిపరిచి అందరికీ అందుబాటులో వైద్య సేవలు అందించడానికి న్యూరో స్టార్ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబాకు గంగుమళ్ళ దంపతుల నివాళులు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 14: హైదరాబాద్ లో మృతి చెందిన అమలాపురం వాసి ప్రొఫెసర్ గోకరకొండ నాగ సాయిబాబా మృతి పట్ల, అయినవిల్లి మండలం కె.జగన్నాధపురంకు చెందిన ప్రముఖ సంఘసేవకులు, మాజీ జడ్ పిటిసి గంగుమళ్ళ కాశీ అన్నపూర్ణ, శ్రీనివాస్ దంపతులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని సాయిబాబా స్వగృహంలో ఆయన మృతదేహాన్ని గంగుమళ్ళ దంపతులు సోమవారం సందర్శించి నివాళులర్పించారు. సాయిబాబా భార్య వసంత, కుమార్తె మంజీర, సోదరుడు రాందేవ్ లను ఓదార్చారు. సాయిబాబా గొప్ప విద్యావేత్త, రచయిత, ఉద్యమకారుడు అని అన్నారు. ఆదివాసి సమస్యలను పరిస్కారం కోసం , మానవ హక్కుల పరిరక్షణ కోసం సాయిబాబా చేసిన సేవలను వారు కొనియాడారు. సాయిబాబా మరణానంతరం ఆయన దేహాన్ని వైద్య విద్యార్థుల ప్రయోజనార్థం గాంధీ వైద్య కళాశాలకు అప్పగించటం కూడా గొప్ప విషయమని శ్రీనివాస్ దంపతులు పేర్కొన్నారు.

## నేటి నుంచి పల్లె పండుగ వారోత్సవాలు ప్రారంభం: ఎంపీడీవో



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)14- అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు మండలంలో నేటి నుండి పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు మండల ఎంపీడీవో చంద్రశేఖర రావు సోమవారం తెలిపారు. ప్రతి గ్రామంలో అధికారులు ప్రజాప్రతినిధులు తప్పక హాజరవ్వాలని ఆయన కోరారు. 20వ తేదీ వరకు జరిగే వారోత్సవాల కార్యక్రమాలలో నిర్ణయించిన పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలు ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని పేర్కొన్నారు.

## మౌలిక సదుపాయాలు లేక సాని గూడెంలో అందుబాటులోకి రాని వెల్ నెస్ కేంద్రం



ఏలూరు అక్టోబర్ 14 ( నిజం పత్రిక ప్రతినిధి): ఉపాధి హామీ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుకు దెందులూరు మండలం సానిగూడెం గ్రామంలో హెల్త్ వెల్ నెస్ సెంటర్ను గత ప్రభుత్వం నిర్మించింది. వైద్యం కోసం వచ్చే రోగులతో పాటు పనిచేసే సిబ్బందికి నీటి వసతి కల్పించకుండా వదిలేసింది. భవనం బాగున్నా మౌలిక సదుపాయాల్లో ఒకటైన నీటి వసతి లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. భవనం ఇటీవల సార్వత్రిక ఎన్నికల ముందు అట్టహాసంగా ప్రారంభోత్సవం చేశారు. మౌలిక వసతులు కల్పించకపోవడంతో, ఇతరత్రా సమస్యలతో గుత్తేగారు భవనాన్ని పంచాయతీరాజ్ విభాగానికి అప్పగించలేదు. స్పందించి, బోరు తవ్వించి, విద్యుత్ మోటారు ఏర్పాటు చేసి ఆరోగ్య కేంద్రాన్ని అందుబాటులోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. దెందులూరు మండలంలో 15 గ్రామ పంచాయతీల్లో హెల్త్ వెల్నెస్ సెంటర్లు ఏర్పాటయ్యాయి. ఒక్క భవనానికి రూ.17.5 లక్షలు చప్పున పి హెచ్ సి అందుబాటులో లేని గ్రామాల్లో వెల్ నెస్ సెంటర్ భవనాలకు సుమారు రూ.2 కోట్ల వరకు ఖర్చు చేశారు. సానిగూడెం గ్రామంలో నిర్మించిన వెల్నెస్ కేంద్రంలో విధులు నిర్వహించేందుకు ఎంఎల్ హెచ్.పి, ఏ ఎన్ ఎం ను నియమించారు. రోగులకు వైద్య సేవలు అందించేందుకు అవసరమైన పరికరాలను, మందులను సమకూర్చారు. కేంద్రంలో హాలు, రోగుల పరీక్ష గది,వైద్య సిబ్బంది కోసం అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఇన్ని చేసినా మౌలిక వసతుల కల్పనపై నిర్లక్ష్యం చూపారు. చేతులు శుభ్రం చేసుకునేందుకు సింక్ తో పాటు, విద్యుత్,మరుగుదొడ్లను, నీటి సదుపాయం కల్పించకుండా,వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలకు అవస్థలు మిగిల్చారు.

## పెదవలస లో సిఆర్పిఎఫ్ బెటాలియన్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ అభియాన్ అనే కార్యక్రమం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్ 14) గూడెం కొత్త వీధి మండలం లో పెదవలస క్యాంప్ సిఆర్పిఎఫ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో స్వచ్చ భారత్ అభియాన్ అనే కార్యక్రమం పెదావలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమం లో ఏఓపి పెదావలస ఏ 234 బి ఎన్ సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ ఏకే నాయక్ మరియు సహచర పోలీసు బృందం. డాక్టర్ . కే . పృధ్విస అలాగే హాస్పటల్ సిబ్బంది మరియు గ్రామస్తులు అలానే సచివాలయం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు



సురక్షిత జిల్లా – భయాందోళనలు వద్దు
– జిల్లా కలేకర్ ఎఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (అక్టోబర్ 14:) పాడేరు ఒక సురక్షిత ప్రాంతమని, భయాందోళనలు లేకుండా మెడికల్ విద్యార్థులు విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మెడికల్ విద్యార్థులకు సూచించారు. సోమవారం నుండి ఎంబిబిఎస్ తరగతుల ప్రారంభం సందర్భంగా మెడికల్ కళాశాలను జిల్లా కలెక్టర్ లాంచనంగా ప్రారంభించి హాజరైన విధ్యార్థులతో సమావేశమయ్యారు. ఈ ఏడాది నుండే పాడేరు వైద్య కళాశాలలో తరగతులు ప్రారంభించాలని 50 మందికి ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం ప్రవేశాలు కల్పించడం జరిగింది. కాగా 42 మంది విద్యార్థులు ప్రవేశం పొంది కళాశాలకు హాజరయ్యారు. వారితో పాటు వారి తల్లిదండ్రులను కూడా కళాశాలకు ఆహ్వానించిన కళాశాల యాజమాన్యం వారందిరితో సమావేశం ఏర్పాటు చేసి ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ ఏడాది నుండి మెడికల్ తరగతులు నిర్వహించాలన్న పట్టుదలతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలను పురస్కరించుకుని గత నెల రోజులుగా ఇంజినీరింగ్ అధికారులు అత్యంత కృషి చేసి మెడికల్ కళాశాలతో పాటు అనాటమీ, ఫిజియాలజి, బయో-కెమిస్ట్రీ ల్యాబులు, తదితరాలు పూర్తి చేసి అందివ్వడం గొప్ప విషయమని కొనియాడారు. అదేవిధంగా కొంత మంది తల్లిదండ్రులు పాడేరు అంటే వెనుకడుగు వేస్తున్నారని, ఎటువంటి సమస్యలు లేని ప్రశాంతమైన వాతావరణంలో వైద్య విద్యకు అనువైన ప్రాంతం పాడేరు అని కలెక్టర్ పేర్కొన్నారు. 15 ఏళ్ళ క్రితం తీవ్రవాద ప్రభావం ఉండేదని, ప్రస్తుతం తీవ్రవాదుల నుండి ఎటువంటి చర్యలు లేవని తెలిపారు. చాలా మంది దీనిని రిమోట్ ఏరియా అనుకుంటారని, కానీ రెండు గంటలలో విశాఖపట్నం చేరుకొని ఎక్కడికైనా వెళ్ళగలమని వివరించారు. సంయుక్త కలెక్టర్ డా. ఎం జే అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ 2010లో వైద్య విద్యను అభ్యసించానని తెలుపుతూ ఆనాటి అనుభవాలను వివరించారు. అన్ని వృత్తులలోకి వైద్య విద్యకు ప్రాధాన్యత ఉందని, డాక్టర్ అంటే ప్రాణాలు రక్షించేవాడని, అంతటి ప్రాధాన్యత ఉన్న విద్యను అభ్యసించడం గర్వంగా భావించాలన్నారు. పాడేరు కళాశాలలో ప్రారంభమైన మొదటి బ్యాచ్ రానున్న బ్యాచ్ లకు ఆదర్శంగా, నమూనాగా నిలవాలని ఆకాంక్షించారు. వారి తల్లిదండ్రులు గర్వ పడేలా విద్యను పూర్తీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రో. హేమలత దేవి, మెడికల్ సూపర్ వైజర్ ప్రో. విశ్వమిత్ర, నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ బి శ్రీనివాస్, ఎపిఎంఎస్ఐడిసి కార్యనిర్వాహక ఇంజినీర్ డి. అత్చుం నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాపం



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )14-అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు ఉపా వంటి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా మృతి తీరని లోటని మానవ హక్కుల వేదిక కన్వీనర్ జిఎస్ రాయల్ అన్నారు. పొన్నూరు లోని కార్యాలయంలో సభ్యులు ఆయన మృతికి సంతాపంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి సంతాపంగా మౌనం పాటించి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిన పూనారు. శ్రీనివాస్, మస్తాన్రావు, వెంకటేశ్వర్లు ఆనంద్, సునీల్ పాల్గొన్నారు.

## రింతడా, ఆసరాడ, గ్రామాలలో " పల్లె పండుగ " అనే కార్యక్రమం



నిజం న్యూస్ గూడెం కొత్తవిది మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (అక్టోబర్14)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అలాగే ఉపముఖ్యమంత్రి పంచాయతీరాజ్ శాఖ వర్యులు శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి పల్లె పండుగ అనే కార్యక్రమం ఈరోజు గూడెం కొత్త వీధి మండలం రింతాడ అసరడ గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు మాట్లాడుతూ ఏదైతే గత వైసీపీ ప్రభుత్వం నాయకులు అభివృద్ధికి గాలికే వదిలేసారు ఎన్నో గ్రామాలు అభివృద్ధికి దూరం అయ్యాయి ఇది గమనించి ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర%శీ% లో 4.500 కోట్లతో 8లక్షల కుటుంబలకు 100 రోజుల పని దినాలు కల్పిస్తూ 3000కిలో మీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణం మరియు 500 కిలో మీటర్ల మేర బిటి రోడ్ల నిర్మాణం, 25,000వేల గోకులాలు ,10,000 ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రెంచులు పనులు కల్పిస్తూ కూటమి ప్రభుత్వం ముందు వెళ్ళుతుంది ఈ యొక్క మంచి అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గొర్లే వీర వెంకట్ జనసేన పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు ) జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తురు విష్ణుమూర్తి బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు మండల సీనియర్ నాయకులు గుండ్ల రఘువంశి వనపల ఈశ్వరరావు నాడేలి సత్య రావు టిడిపి సీనియర్ నాయకులు వాడేలు,పాండురాజు సాగిన రంగారావు, సాగిన భవాని, ఎక్స్ (ఎంపిటిసి) స్థానిక సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి ఉప సర్పంచ్ వనపల సోమేశ్ కుమార్ ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది ఇతర కూటమి సభ్యులు నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారులిబి

## పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించిన,ఎమ్మెల్యే



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 14-అక్టోబర్

గుంటూరు జిల్లా,పొన్నూరు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమాన్ని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పెదకాకాని గ్రామంలో సోమవారం ప్రారంభించారు. రూ. 25 లక్షలతో గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నియోజకవర్గం జనసేన పార్టీ నేత వడ్రాణం మార్కండేయ బాబు,అధికారులు,కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## త్వరలో రోడ్డు మరమ్మత్తులు చేపడతాం: ఎమ్మెల్యే



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 14- అక్టోబర్

గుంటూరు జిల్లా,పెదకాకాని గ్రామ పరిధిలో నేషనల్ హైవే నుంచి నంబూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. గ్రామస్తులు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. పాడైపోయిన రోడ్లను త్వరలో మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన వెంట కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలి - జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్



పార్వతీపురం అక్టోబరు 14(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులు వేధింపులు, భర్త/అత్తారింటి వేధింపులు,భూ-ఆస్థి వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసం,ప్రేమ పేరుతో మోసం,ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకోగా, వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలని,తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రదాన కార్యాలయానికి పంపవలెనని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 03 ఫిర్యాదులు అందాయి.

ప్రతీ సోమవారం జరిగే ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలు వారి సమస్యలు స్వేచ్ఛగా విన్నవించుకోవచ్చునని, వాటిపై చట్టపరిధిలో విచారణ జరిపి నిర్ణిత గడువులోపు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ స్పందన కార్యక్రమంలో ఎస్పీ తో పాటుగా ,లిడి.సి.ఆర్.బి. సిఐ వి.వి.సి.ఎం. ఎర్రంనాయుడు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన మద్యం షాపుల లాటరీ

**అత్యంత పారదర్శకంగా లాటరి నిర్వహణ**





జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (అక్టోబర్ 14: )జిల్లాలో 40 మద్యం షాపుల నిర్వహణకు సోమవారం జరిగిన లాటరి ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరులో పది, అరుకులో ఆరు, చింతపల్లిలో ఆరు, రంపచోదవారంలో పది, చింతూరులో ఎనిమిది మొత్తం 40 మద్యం షాపులకు గాను 1205 దరఖాస్తులు వచ్చాయని, ఐతే ఈ రోజు స్థానిక విఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన లాటరిలో గెలుపొందిన వారికి షాపులు కేటాయించడం జరిగిందని, కాగా గెలుపొందిన వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే తదుపరి గెలుపొందిన వారికి షాపు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అన్ రిజర్వ్డ్ కేటగిరీ లెకపోయినప్పటకీ పాడేరుకు సంబంధించి ఒక షాపుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఒక గిరిజనేతరునికి లాటరి లో రావడంతో తదుపరి వ్యక్తికి షాపు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ లాటరీలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజే అభిషేక్ గౌడ్, ఎక్సైజ్ సహాయ కమిషనర్ వి. మహేశ్వర్, రంపచోడవరం సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు నాగ రాహుల్, తదితరులు పాల్గొన్నారు

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



National Career Service

Andhra Pradesh State Skill Development Corporation
Department of Skills Development & Training
Government of Andhra Pradesh
JOBMELA - Dated: 18-10-2024

Industrial Training Institute

| S.NO | Company Name | Job Role | Qualification | Work Location | Salary | Vacancies | Gender | Age Group |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | NAVATA ROAD TRANSPORT | CLERK | MINIMUM ITI / INTER OR ANY DEGREE | HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY | Rs.11,000/- | 10 | MALE | 19 - 29 |
| | | DRIVER | SSC PASS OR FAIL HEAVY DL | | Rs.19,200/- FOR 15 DAYS DUTY | 20 | | 26 - 45 |
| | | VEHICLE HELPER | SSC PASS OR FAIL | | Rs.11,500/- FOR 15 DAYS DUTY | 20 | | 19 - 26 |
| 2 | Apollo Pharmacy | Pharmacist, Pharmacy Aide,CSA | 10th to B/D/M Pharmacy | Araku,Vizag and Anakapalli | 10,500 to 20,000(CTC) | 50 | Male & Female | 18 to 35 Years |
| 3 | BharatPe | Filed Executive | 10th And Above | Araku,Paderu | Rs.15,000/- to 25,000/- | 40 | Male & Female | 18 to 35 Years |
| 4 | Airtel Payments Bank | Business Development Executive | Inter And Above | Araku Assembly Constituency Mandals | 18,000 CTC+7500 Incentives | 20 | Male & Female | 18 to 40 Years |

Venue: R.I.T.I COLLEGE, Araku Valley, Alluri Sitharamaraju(D)- 531151

For More Details Contact: Madhu- 9177517373,9398338105

Website & Registration Link: https://naipunyam.ap.gov.in/

డాక్టర్ .పి . రోహిణి జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి, ఆధ్వర్యంలో

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు (అక్టోబర్ 14)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యభివృద్ధి సంస్థ (%ూూాాాణజ%), జిల్లా ఉపాధి కార్యాలయం మరియు సీ డా ప్ సంయుక్త ఆధ్వర్యంలో ఐటిఐ కాలేజ్, అరకు వేలి నందు అక్టోబర్ 18వ తేదీన (శుక్రవారం) ఉదయం 10గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు 3.కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డాక్టర్.పి . రోహిణిలి జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి, ఈ ప్రకటన లో తెలిపారు. ఈ జాబ్ మేళా "అపోలో ఫార్మసీ, నవత రోడ్ ట్రన్స్పోర్ట్, ఎయిర్టెల్ ప్రెమెంట్స్ బ్యాంక్, భారత్ పే యు, ఇతర ప్రముఖ కంపనీలు పాల్గొంటున్నాయి.కావున జిల్లాలోని 18 సం,, నుండి 30సం,, మధ్య గల ఇంటర్మీడియట్,డిప్లొమా ,డిగ్రీ , బి.టెక్ మరియు ఆపై చదువు పూర్తిచేసిన నిరుద్యోగ యువతీ యువకులు ఇంటర్వ్యూ కు పాన్ కార్డు ,ఆధార్ కార్డు మరియు సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం 10,000/- నుండి 20,000 వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరుచుకోవాలని లి డాక్టర్ పి. రోహిణీలి జిల్లా నైపుణ్యభివృద్ధి అధికారి, ఏపీ ఎస్ ఎస్ డి సి తెలిపారు. మరిన్ని వివరములకు వెబ్సైట్ హెచ్ టి టి పి ఎస్ ://నైపుణ్యం .ఏపీ .గవర్నమెంట్ .ఇన్ లేదా ం91 91775 17373, 9398338105. సంప్రదించగలరు. డాక్టర్పిరోహిణి జిల్లా నైపుణ్యా భివృద్ధి అధికారి.అల్లూరి సీతారామరాజు జిల్లా.

## భారత ప్రభుత్వ నోటరీగా దాసరి చిట్టిబాబు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా) అక్టోబర్ 14:భారత ప్రభుత్వ నోటరీగా దాసరి చిట్టిబాబు తిరిగి నియమితులయ్యారు. గత ఐదేళ్లుగా ఆయన నోటరీగా ఉన్న విషయం విదితమే. వీరి పనితీరును పరిగణలోకి తీసుకుని భారత ప్రభుత్వం మరో ఐదేళ్లపాటు ఆయనని నియమించింది. చిట్టిబాబు 2029 అక్టోబర్ వరకు నోటరీగా వుంటారు.

చిట్టిబాబు గతంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా పనిచేసారు. ప్రస్తుతం పలు బ్యాంకులకు న్యాయ సలహాదారునిగా పనిచేస్తున్నారు. వీరిని భారత ప్రభుత్వం నోటరీగా తిరిగి నియమించడం పట్ల పలువురు స్థానిక న్యాయవాధులు అభినందించారు. ఈ సందర్భంగా చిట్టిబాబు మాట్లాడుతూ పేదలకు న్యాయ సహాయం అందించటంతో పాటు నోటరీగా సేవలను అందించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు.

## అత్యంత పారదర్శకంగా మద్యం దుకాణాల ప్రక్రియ పూర్తి




లాటరీ పద్ధతిలో 52 దుకాణాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ
అందరికీ ఆమోదయోగ్యంగా మద్యం దుకాణాలు
జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబరు 14(నిజం చెపుతాం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన మద్యం పాలసీ ప్రక్రియను జిల్లాలో అత్యంత పారదర్శకతతో చేపట్టామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా జిల్లా లోని 52 మద్యం దుకాణాల కేటాయింపు కార్యక్రమం స్థానిక ఎం.ఎ. నాయుడు కన్వెన్షన్ హాలులో సోమ వారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్. శోభిక,సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ హాజరు కాగా అధికారులు టెండర్ బాక్స్ లను తెరచి, దరఖాస్తు దారుల సమక్షంలో లాటరీ ప్రక్రియను ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ ఎన్ని దరఖాస్తులను అయినా, ఎక్కడి నుంచి అయినా టెండర్ వేసే అవకాశం కల్పించడం జరిగిందని, తద్వారా జిల్లాలో గల 52 మద్యం దుకాణాలకు 1393 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఒక్కో దుకాణానికి అత్యంత పారదర్శకంగా లాటరీ నిర్వహించారని, లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. అందరికీ ఆమోద యోగ్యంగా, ప్రజల శ్రేయస్సును కోరుతూ మద్యం దుకాణాల కేటాయింపులలో అందరికీ సమాన అవకాశం కల్పించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. నాణ్యమైన మద్యం అందించడానికే నూతన మద్యం పాలసీని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తుచేశారు. చట్టబద్ధంగా నిర్వహించే కార్యక్రమంలో అధికారులు, వ్యాపారుల సహకారం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మద్యం నూతన విధానాన్ని జిల్లాలో పక్కాగా అమలయ్యేలా అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ కోరారు.

ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎక్సైజ్ శాఖ సహాయ కమిషనర్ రామచంద్రరావు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిషోర్, ఎక్సైజ్ శాఖ సి ఐ, ఎస్ఐలు, దరఖాస్తుదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు ఏర్పాట్లు



ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జ్యోతుల నవీన్

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 14:జగ్గంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జులు ముఖ్య నాయకులతో ఈనెల 18 వ తేదీన జరగబోయే ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకల ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, కూటమి నాయకులు జ్యోతుల నెహ్రూ అభిమానులు వేలాదిగా జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలకు తరలివస్తారని అన్నారు. వారందరికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయాలని, ఎమ్మెల్యే నెహ్రూ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు మీరు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన అభిమాన సంద్రం.. ఎమ్మెల్యే నల్లమిల్లికి రంగంపేట మండలం వ్యాప్తంగా ఘనంగా తులాభారం



తూర్పుగోదావరి జిల్లా (రంగంపేట)అక్టోబర్ 14..నిజం చెపుతాం న్యూస్..

నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ...కార్యకర్తల అభిమాన నాయకుడు...పిలిస్తే పలికేవాడు.. ముందుండి నడిపే వాడు.. ఇవి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గురించి ఆయన అభిమానులు గుండెల నిండా అభిమానంతో చెప్పే మాటలు.. అవి మాటలు మాత్రమే కాదు అని రుజువు చేస్తూ రంగంపేట మండలంలో తమ అభిమాన నాయకుడుకి తులాభారం తూసి ఆయన అభిమానులు మురిసిపోయారు. వివరాలలోకి వెళ్తే సార్వత్రిక ఎన్నికలలో నల్లమిల్లి ఘన విజయం సాధించి 100 రోజులు దాటినా..అనపర్తి నియోజకవర్గ కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే నల్లమిల్లి కి మధ్య ఉన్న అనుబంధం ప్రతీ రోజూ బలపడుతునే ఉంది.రాజకీయ స్తబ్దతలో కూడా కేడర్ మొత్తం ఒక్క తాటి పైకి వచ్చి నల్లమిల్లి కోసం పోరాడిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా విధితమే. అనంతరం నల్లమిల్లి గెలవాలని, దైవం ఆశీస్సులు తోడవ్వాలి నియోజకవర్గంలో నాలుగు మండలాల కూటమి శ్రేణులు మొక్కుకున్న నేపథ్యంలో రంగంపేట మండలం పాత వీరంపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణీయంగా నిలిచింది.బెల్లం బూరెలు, పళ్ళు, నాణెములతో ఎమ్మెల్యే నల్లమిల్లి కి తులాభారం తూచారు.ఈ సందర్భంగా నల్లమిల్లి మాట్లాడుతూ...కార్యకర్తల, నాయకుల అభిమానమే తనకు కొండంత అండని, వారే తనకు బలమని, ముందుకు నడిపించే బలగమని పేర్కొన్నారు.ఎమ్మెల్యే నల్లమిల్లికి అత్యంత ఆత్మీయంగా జరిగిన తులాభారాల పై రాష్ట్ర వ్యాప్తంగా అందరూ ఆసక్తిగా చర్చించుకోవడం విశేషం.

## ఆదివాసీ విద్యార్థులకు శాశ్వత హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలి



ఐటీడీఏ పీవో కి ఆదివాసి జేఏసీ నాయకుల వినతిపత్రం

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) అక్టోబర్ 14: రాజమహేంద్రవరంలో వివిధ కళాశాలలో చదువుకుంటున్న ఆదివాసి విద్యార్థులకు అదనపు శాశ్వత హాస్టల్ భవనాలు మంజూరు చేయాలని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలంకి వినతిపత్రం ఇచ్చామని ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ తెలిపారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. రాజమహేంద్రవరం జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో, పీజీ కళాశాలలో, టీచర్ ట్రైనింగ్ కళాశాలలో చదువుకుంటున్న ఆదివాసీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అదనపు శాశ్వత హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పీఓ కట్టా సింహాచలంకి వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర, తెల్లం కామన్న దొరలు పాల్గొన్నారని తెలిపారు.

## బిక్కవోలు మండలంలో పల్లె పండుగ" వారోత్సవాలు ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



తూర్పుగోదావరి జిల్లా (బిక్కవోలు)అక్టోబర్ 14..నిజం చెపుతాం న్యూస్.

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సోమవారం బిక్కవోలు మండలంలో పలు గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గానికి సంబంధించి దాదాపుగా 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లుకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మౌలిక సదుపాయాల కల్పనలో గ్రామాలకు పెద్దపీట వేయడం జరుగుతుందని పేర్కొన్నారు.బిక్కవోలు మండలం సంబంధించి 3.49 కొట్లు సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ నెంబర్లు ఏర్పాటు చేసిన ఏపీఈపిడిసిఎల్

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 14:భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులు తలెత్తినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ఏపీఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి సంస్థ పరిధిలోని 11 జిల్లాల అధికారులను అప్రమత్తం చేశారు. ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలతో పాటు కోనసీమ, కాకినాడ, ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఆంధ్రప్రదేశ్ తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ముందస్తు ఏర్పాట్లు చేసిందని వివరించారు. విద్యుత్తు సరఫరాలో ఎలాంటి అంతరాయాలు లేకుండా చూడాలని, అవసరమైన యంత్రాంగం, పరికరాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ఎస్ఈ, ఈఈలను ఆదేశించారు. తుఫాన్ వల్ల ఏర్పడే విద్యుత్ అంతరాయాలకు సంబందించిన సమాచారాన్ని అందించేందుకు ఏపీఈపీడీసీఎల్ కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసింది. భారీ వర్షాల ప్రభావానికి తెగిపడిన విద్యుత్ వైర్లు, పడిపోయిన విద్యుత్ స్తంభాలు, విద్యుత్ లైన్లపై పడిపోయిన చెట్లకొమ్మల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించింది. వాటి సమాచారాన్ని కార్పొరేట్ కార్యాలయం లోని టోల్ ఫ్రీ నెం 1912 లేదా కంట్రోల్ రూమ్ నంబర్లకు ఫోన్ చేసి చెప్పాలని విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం కార్పొరేట్ కార్యాలయం - 8331018762, శ్రీకాకుళం -9490612633, విజయనగరం-9490610102, పార్వతీపురం మన్యం -8332046778, విశాఖపట్నం -7382249881, అనకాపల్లి -9490610022, అల్లూరి సీతరామరాజు -9490610026, కోనసీమ -9440904477, కాకినాడ -9493178718, ఏలూరు -9440902926, తూర్పుగోదావరి -7382299960, పశ్చిమగోదావరి - 9490610143 కంట్రోల్ నెంబర్ లకు ఫోన్ చేయాలని తెలిపారు.

## కామ్రేడ్ వాసంశెట్టికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 14..నిజం చెపుతాం న్యూస్..

అనపర్తి గ్రామంలో ఫెడిరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు,వైఎస్ఆర్సిపి బీసీ నాయకు%ఎబ% కామ్రేడ్ వాసంశెట్టి వెంకట రావు భౌతిక కాయాన్ని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆయన సతీమణి ఆదిలక్ష్మి దంపతులు సందర్శించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సేవలో వాసంశెట్టి పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. అనపర్తి మండల పార్టీ అధ్యక్షుడు సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి టౌన్ అధ్యక్షులు నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి (మురళీ), అనపర్తి సర్పంచ్ వార కుమారి,, చిట్టూరి కుందరి వాసు, సత్తి శ్రీనివాస రెడ్డి గారు, నల్లమిల్లి వెంకటరెడ్డి (నేషనల్) తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన మరిపెల్లి సాయికుమార్

**- నిరుపేద కుటుంబానికి దక్కిన గౌరవం.**
**- తల్లిదండ్రుల కలను నెరవేర్చిన కుమారుడు.**
**- కష్టపడి చదవితే ఫలితం ఉంటుంది.**

కురవి,నిజంచెపుతాం,అక్టోబర్, 14:మహబూబాబాద్ జిల్లా,కురవి మండల కేంద్రంలోని ఓ మారుమూల గ్రామం రామచంద్రపురం దళిత పేద కుటుంబం చెందిన మరిపెల్లి యల్లయ్య,లచ్చమ్మ తల్లిదండ్రుల కుమారుడు మరిపెల్లి సాయికుమార్ తొలి ప్రయత్నంలోనే రెండు ప్రభుత్వ ఉద్యోగాలు డిఎస్సిలో 6వ,ర్యాంక్ ద్వారా స్కూల్ అసిస్టెంట్,ఫిజికల్ ఎడ్యుకేషన్ పి.డి.,గురుకుల బి.సి సంక్షేమ పీ.ఈ.టీ ఉద్యోగం సాధించిన,తెలంగాణ విద్యాశాఖ ఇచ్చిన నియామక పత్రాన్ని కన్నతల్లిదండ్రుల చేతుల మీదుగా అందుకున్నందుకు ఎంతో గౌరవంగా ఉందన్నారు.ఈ సందర్భంగా నిజం పత్రిక విలేకరితో మాట్లాడుతూ...మా ఊరికి సరైన రోడ్లు చదువుకోవడానికి కరెంటు లేక కన్నతల్లిదండ్రుల కష్టా జీతంతో చదువుకున్నాం అని అన్నారు.మా తల్లిదండ్రులు ఒక పూట తింటు మరో పూట పస్తులు ఉంటూ,కడుపు నాయకట్టుకొని నన్ను చదివించారన్నారు.,మాలాగా కష్టాలు పడకుండా సమాజంలో ఒక మంచి గుర్తింపు రావాలని పేదరికం వెక్కిరించిన నన్ను వారు సంపాదించే దాంట్లోనే కుటుంబాన్ని గడుపుతూ తల్లిదండ్రులు నన్ను కష్టపడి చదివించినారు అన్ని అన్నారు. మా కుటుంబ ఆర్థికంగా లేకున్నా నా ప్రతిభ పై ఆధారపడి నన్ను చదివించారని ఒకపక్క చెట్లు కోసే మిషిన్ తో పని చేసుకుంటూ ఎంతో కొంత డబ్బులు కూడా పెట్టుకొని డిఎస్సిలో ఎగ్జామ్ రాసి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఎలాగైనా సాధించాలని దృఢసంకల్పంతో పట్టుదలతో చదువుకున్నాన్నారు.తల్లిదండ్రుల కష్టాలను చూసి వారి కన్నీళ్లను తూర్చాలని సమాజంలో వారికంటూ ఒక స్థాయిని తీసుకురావాలని " కష్టపడుతూ...ఇష్టపడి చదువుకున్నారు.ఈరోజు ఒక మంచి గుర్తింపు సాధించాను నా తల్లిదండ్రుల కలలు నెరవేర్చడం జరిగిందన్నారు,నా తల్లిదండ్రుల కళ్ళల్లోనే సంతోషాన్ని చూశానని ఇంతకంటే ఏం కావాలి అన్నారు.,వారి సంతోషమే నా సంతోషంగా అన్ని వారి కష్టాల్లో కష్టానై వారిని కంటికి రెప్పలా చూసుకుంటానని పత్రిక విలేఖరితో నిజజీవితం వెళ్ళబుచ్చారు.

## తల్లిదండ్రుల కలను నెరవేర్చిన కుమారుడు సాయి.

## "సుమతి శతకంలోని పద్యం":.

"పుత్రోత్సాహం తండ్రికి పుత్రుడు జన్మించినప్పుడు పుట్టదు, జనుల పుత్రుని కనుగొని పొగడంగా పుత్రోత్సాహంబు నాడు పొందుర సుమతీ!తాను: ఓ..మంచి తెలివిగల బుద్ధిమంతుడైన సుమతీ ప్రపంచంలో తండ్రికి కుమారుడు/కుమార్తె పుట్టగానే సంతోషపడతాడు.కానీ ఈ సంతోషం కషాణల కాలం మాత్రమే ఉంటుంది. కానీ అది నిజమైన సంతోషం కాదు,.తన పిల్లలు పెరిగి పెద్దవారై సమాజంలో తనకంటూ ఒక స్థాయి ఏర్పరచుకొని నలుగురికి చేత గుర్తింపు పొందినప్పుడు నిజమైన మానసిక సంతోషం పొందుతారు తల్లితండ్రులు అన్ని సుమతి శతకంలో లిఖితమై ఉంది.అంటే విద్యతోనే





సమాజంలో ఆ కుటుంబానికి గౌరవం సంపద కలుగుతాయని నిరూపించిన నిరుపేద కుటుంబంలో పుట్టి ఎన్నో అవరోధాలను తట్టుకుంటూ కన్న తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ప్రభుత్వ ఉద్యోగం సాధించినానని సాయి పేర్కొన్నారు.

# నాలాపై బిల్డింగ్... అనుమతి మంజూరు చేసిన పట్టణ మున్సిపాలిటీ

**- ఊరందరికీ ఒక దారైతే వులిపిరి కట్టేది మరొక దారి.**
**- అలా ఉంది మానుకోట పట్టణ మున్సిపాలిటీ పరిస్థితి.**
**- రాష్ట్రవ్యాప్తంగా నాళాలను బఫర్ జోన్లను ఎఫ్టిఎల్ ను ఆక్రమించి కట్టించిన ఇల్లను ప్రభుత్వం ఒక వైపు కూల కొడుతు%శీ%ది.**
**- మానుకోటలో మాత్రం పట్టణ మున్సిపాలిటీ నాళాలపై బిల్డింగులకు అనుమతి మంజూరు చేస్తుంది.**
**- జిల్లా కలెక్టర్ పట్టణంలో మానేటరింగ్ కమిటీ వేసిన ఫలితం లేని పరిస్థితి.**
**- ఆమ్యామ్యాలు తీసుకుంటూ యదేచ్ఛగా చెరువు శిఖాలలో, ఎఫ్ టి ఎల్ లలో, బఫర్ జోన్లలో, నాళాలలో, బిల్డింగులకు పర్మిషన్లు ఇస్తున్న మానుకోట**





## మున్సిపాలిటీ అధికారులు.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,( నిజం న్యూస్)మహబూబా బాద్ నడిబొడ్డున ఇల్లందు రోడ్డు వైపు పై ఓవర్ పక్కకు ఉన్న నాలాను ఆక్రమించి బిల్డింగ్ నిర్మాణం జరుగుతుంది. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం చెరువులు, కుంటలు, నాళాల పై ఆక్రమణదారులు కట్టిన ఇల్లు, బిల్డింగులు, బహుళ అంతస్తుల తోటి నిండి మామూలు వర్షానికి రోడ్లమీదకి, ఇల్లు లోకి నీరు ప్రవహిస్తుంది. ఈ క్రమంలో వీటి తొలగింపునకు హైడ్రా నాంది పలికింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధంగా ఉంటే మానుకోటలో మాత్రం మరో విధంగా ఉంది. పట్టణ మున్సిపాలిటీ అధికారు లు "ఆమ్యామ్యాలకు" తెగబడి పట్టణంలో విచ్చలవిడిగా నిషేధిత ప్రాంతాలలో ఇళ్లకు, బిల్డింగులకు, బహుళ అంతస్తులకు పర్మిషన్లు మంజూరు చేస్తూ ఉన్నారు. ఈ పరిస్థితులు ఈలా ఉంటే గతంలో ఈ చెరువులపై ప్రత్యేక దృష్టి పెట్టిన" నిజం" పత్రిక పలు కతనాలతో వార్తలను రాయడం జరిగింది. దీనికి స్పందించిన జిల్లా కలెక్టర్ సంబంధిత పోలీస్, మున్సిపాలిటీ, రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులతో కలిపి ఆర్డిఓ చైర్మెన్గా మానిటరింగ్ కమిటీని వేయడం జరిగింది. ఈ కమిటీ చెరువులలో ఉన్న ఎఫ్టిఎల్లో కానీ, శిఖాలలో కానీ, బఫర్ జోన్ లలో కానీ, నాలాలపై కానీ ఎక్కడైనా, ఎవరైనా అక్రమిస్తూ ఇల్లు నిర్మించిన వేను వెంటనే తనకు తెలియాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. జిల్లా ఉన్నతాధికారులు ఎంత కరెక్ట్ గా ఉన్నా కింది స్థాయి అధికారులు పై అధికారుల ఆదేశాలను ఖాతర్ చేయనప్పుడు ఇలాంటి కమిటీలు ఎన్ని వేసిన ఫలితం నిష్ప్రయోజనం గా ఉంటుంది. మానుకోటలో జిల్లా కలెక్టర్ వేసిన మానిటరింగ్ కమిటీ కూడా అదే జాబితాలోకి చేరింది. ఈ నాలపై బిల్డింగ్ నిర్మిస్తున్న వారికి అనుమతి ఎలా ఇచ్చారని స్థానిక మున్సిపాలిటీ ప్లానింగ్ అధికారిని"నిజం" ప్రతినిధి ప్రశ్నించగా తన హయాంలో ఈ అనుమతి మంజూరు చేయలేదని "చావు కబురు చల్లగా చెప్పాడు". ఒక అధికారి తప్పుకునేందుకు వంద దారులు. ఒక్క వర్షం పడగానే నీరు బ్రిడ్జిపై నుంచి పారుతుంది. మరి పర్మిషన్ ఇచ్చిన అధికారిది తప్పు? బిల్డింగ్ నిర్మిస్తున్న అతనిది తప్పు? లేక నాలాది తప్పు? మరి మున్సిపాలిటీ కమీషనర్, చైర్మన్, జిల్లా కలెక్టర్ ఎలా స్పందిస్తారో వేచి చూద్దాం. నాలా పై కట్టిన ఈ బిల్డింగును కూలగొడతారా? లేక పై అంతస్తుల కూడా పర్మిషన్ ఇస్తారా మున్సిపాలిటీ వారు గమనిద్దాం.

# డోర్నకల్ పోలీస్ స్టేషన్ ఆకస్మికగా తనిఖీ

**- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,( నిజం న్యూస్)ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కేసులు నమోదు చేసి నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. సోమవారం ఉదయం డోర్నకల్ పోలీస్ స్టేషన్ పనితీరు ను పరిశీలించేందుకు ఆకస్మికంగా సందర్శించారు. మొదట పోలీస్ సిబ్బంది గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, పలు కేసులలో సీజ్ చేయబడిన వాహనాలు పరిశీలించారు, పోలీస్ సిబ్బంది యూనిఫామ్, నీట్ టర్న్ అవుట్, కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు. పోలీస్ రిసెప్షన్ సెంటర్ లోని మహిళా కానిస్టేబుల్(రెసిప్షనిస్ట్ )రికార్డులు తనిఖీ చేశారు. మహిళా సహాయక కేంద్రం రికార్డ్స్ పరిశీలించారు, సీసీ కెమెరాలు పని తీరు అడిగి తెలుసుకున్నారు, ఈబి కోప్స్ రైటర్ రూమ్ లో విధులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. విధి నిర్వహణలో రోల్ క్లారిటీ వుండాలని, పోలీస్ స్టేషన్లకు వచ్చే అర్జీల విచారణ కోసం అప్పగించే భాధ్యతలను పోలీస్ అధికారులకు సిరియస్ గా తీసుకొని విచారణ చేపట్టాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. ప్రతి కేసులో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రి గస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ కు ఇటీవల వచ్చిన ఫిర్యాదులపై చేపట్టిన విచారణ నివేదికలను, రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24%ఇ%7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి కావున ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై ఎక్కువ దృష్టి సారించి ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు.



చివరిగా ఎస్పీ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది.ఎస్పీ వెంట డిఎస్పీ తిరుపతి రావు, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్సత్యనారాయణ,సైబర్క్రైమ్ఇన్స్పెక్టర్వెంకటేశ్వర్లు,డోర్నకల్ సీఐ రాజేష్, ఎస్.ఐ వంశీదర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ను విడుదల చేయాలి

**- విద్యార్థులు చదువు నష్టపోకుండా ప్రభుత్వం చొరవ చూపాలి**
**- యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు పెద్ద బోయిన**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ అక్టోబర్ 14 నిజం న్యూస్ పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ,ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ డిగ్రీ %డ%పీజీ కళాశాలలా యజమాన్యాలు నిర్వహిస్తున్న బంద్ కు భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యు ఎస్ ఎఫ్ ఐ మానుకోట జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు పెద్ద బోయిన పత్రికా ప్రకటన ద్వారా వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మా ప్రభుత్వం స్కాలర్షిప్ ప్రీయంబర్స్మెంట్ వచ్చిన పథకమని గొప్పలు మాట్లాడే కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విడుదల చేయట్లేదని ప్రశ్నించారు. అనేక కళాశాలలు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఆధారపడి డిగ్రీ కళాశాల నడుపుతున్నాయని అనేకమంది ఉపాధి కూడా కోల్పోయే ప్రమాదం ఉందని మండిపడ్డారు. అలాగే డిగ్రీ కళాశాలలో సేవా దృక్పథంతో అనేకం ఉన్నాయని కార్పొరేట్ విద్యాసంస్థల లాగా ఫీజులు వసూలు చేయడం లేదని వారు సామాజిక స్పృహతో పని చేస్తున్నారని కక్షపూరితంగా వ్యవహరిచడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంగా వహిస్తే అనేకమంది ఉపాధి పై కూడా ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు అలాగే అనేక మంది విద్యార్థులు స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ పై ఆధారపడి చదువుకుంటున్నారని కానీ గత ప్రభుత్వం లాగే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ చెల్లించకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటు అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొన్ని యజమాన్యాలు ఆత్మహత్యలు సైతం చేసుకున్నాయని తెలిపారు విద్యార్థులు పై చదువుల కోసం అప్పులు చేసి సర్టిఫికెట్లు తీసుకునే దుస్థితి ఏర్పడిందని వారు మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయలను అనేక పథకాల కోసం ఖర్చు చేస్తున్న విద్యార్థులకు మాత్రం స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎందుకు విడుదల చేయట్లే అని ప్రశ్నించారు. దాదాపు 8,000 కోట్లపైగా ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ ను తక్షణ విడుదల చేయాలని డిమాండ్ చేశారు అలాగే యజమాన్యాలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్చలకు పిలిచి విద్యార్థులు చదివి నష్టపోకుండా తరగతులు నిర్వహించే విధంగా కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వ లాగే ఈ ప్రభుత్వం కూడా నిర్లక్ష్యం వహిస్తే విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని వీరబాబు హెచ్చరించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వహిస్తే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు మండల అధ్యక్షులు సుజిత్ సురేష్ ప్రణయ్ స్వప్న లహరి ప్రియాంక ఉమా సంధ్య కరిష్మా తదితరులు పాల్గొన్నారు




# పత్రికా విలేకరులకు ఉచితంగా ఎర్రచందనం మొక్కల పంపిణీ



రామగుండం అక్టోబర్ 14 ( నిజం చెపుతాం) స్థానిక గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో సోమవారం కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో పత్రికా విలేకరులకు ఉచితంగా ఒక్కొక్కరికి రెండు ఎర్రచందనం మొక్కలను ఉచితంగా పంపిణీ చేసి,ఒక్కో మెక్కకు రూపాయలు రూ.4,50,000.బయ్ బ్యాక్ అగ్రిమెంట్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ప్రతినిధి గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ... కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ ఆధ్వర్యంలో రామగుండం నియోజకవర్గంలో పత్రికా విలేకరులకు (ప్రెస్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా) వారికి ఉచితంగా ఎర్రచందనం చెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,నిస్వార్థ సేవ చేస్తూ,ప్రజలకు ఎల్లప్పుడూ నిజాలను నిర్భయంగా, నిజాయితీగా తెలియజేసే గొప్ప పని చేస్తున్న పత్రికా విలేకరులలో అనేక మంది ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, భవిష్యత్తులో వారి కుటుంబ సభ్యుల ఆర్థిక స్థిరత్వం కోసం ఎర్రచందనం మొక్కలు, బయ్ బ్యాక్ అగ్రిమెంట్ తో ఉచితంగా ఇస్తున్నామని,ఈ సందర్భంగా వారికి రూ.4,50,000/-ఒక్క మొక్కకు అగ్రిమెంట్ కూడా కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ తరపున అందజేయడం జరిగిందని, ఎర్రచందనం మొక్కలు కావలసిన వారు 9985642142 కు ఫోన్ చేసి తీసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో కేపీఎన్ ఎంటర్ప్రైజెస్ అధిపతి లాటుకూరి క్రాంతికుమార్,మేనేజింగ్ డైరెక్టర్ చెన్నూరి నాగరాజు, లాటుకూరి సుహాంత్ లతో పాటు అధిక సంఖ్యలో పత్రికా విలేకరులు పాల్గొన్నారు.

# కోటగుళ్లు గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) అక్టోబర్ 14:భూపాలపల్లి జిల్లా ఘనపూర్ మండలంలో ఉన్నటువంటి ప్రసిద్ధి చెందిన కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు సోమవారం గణపురం వాస్తవ్యులు హైదరాబాదులో నివాసం ఉంటున్న హెచ్ఎండిఏ రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవల్ల వనజ, గురువయ్య దంపతులు, అదేవిధంగా గణపురం మండల కేంద్రానికి చెందిన శామంతుల విజయలక్ష్మి, వీరన్న టీచర్ దంపతులు దాన బస్తాలను అందజేశారు. మొదట స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం దాన బస్తాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి ఘనంగా సన్మానించారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# విప్లవ మేధావిని కోల్పోయిన భారతదేశం

**- గిరిజన సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు. గుగులోతు కిషన్ నాయక్.**
**- లంబాడి హక్కుల పోరాట సంఘం, రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, పీసీసీ మెంబర్, గుగులోతు దశ్రు నాయక్.**




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, ( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా లోని అంబేద్కర్ సెంటర్ లో ప్రొఫెసర్ జి ఎన్, సాయి బాబా కి జోహార్లు అర్పించిన దళిత,గిరిజన,విద్యార్థి,ప్రజా సంఘాలు.ప్రొఫెసర్సాయిబాబా ,అమలాపురంలోని ఒక పల్లెలో చదువుకోవడానికి స్కూల్ కూడా లేని స్థితిలో పుట్టి, మార్క్సిజం ప్రభావానికి లోనై ఆదివాసీ హక్కుల పరిరక్షణ క్రమంలో అంతర్జాతీయ ప్రచారానికి నాందిపలికిన ప్రొఫెసర్ సాయిబాబ. తన బాల్యం నుంచి ఇంతవరకు నడిచిన జీవితక్రమాన్ని ,ఎనిమిదేళ్లకుపైగా రాజ్యనిర్బంధానికి, అండా సెల్ లో కఠిన శిక్షకు గురై ఈ మార్చి నెలలోనే కోర్టు తీర్పుతో విడుదలై తీవ్ర అనారోగ్యంతో అసువులు బాసిన ప్రొపెసర్ సాయిబాబ నూటికి 95 శాతం వైకల్యంతోనే వ్యవస్థ అక్రమాలపై, వివక్షపై, నిర్బంధాలపై పోరాడి జీవితం చాలించారు. కులవ్యవస్థ నిర్మూలన జరగకుండా, కమ్యూనిస్టు పార్టీలూ, దళిత బహుజన శక్తులూ కలిసి పోరాడకుండా ఈ దేశంలో విప్లవమే కాదు ఎలాంటి సామాజిక పరివర్తనా జరగదని, వీరందరి సమైక్య పోరాటమే ఈ దేశంలో మౌలిక పరిపర్తనకు దోహదం చేస్తుందన్న ఆశ తనలో బలంగా ఉందని చెబుతున్నారీయన. కమ్యూనిస్టు పార్టీల్లో తొలినుంచి అగ్రవర్ణ నాయకత్వమే ఎందుకు కొనసాగుతోందన్న విమర్శకు, వందలాది సంవత్సరాలుగా ఘోర వివక్షకు బలవుతూ వచ్చిన దళిత ప్రజల చారిత్రక పరిమితి కూడా ఒక కారణమని, ఆ పరిస్థితిలో ఇవాళ మార్పు వస్తోందని, ఇంకా రావాలని,చివరి ఊపిరి ఉన్నంతవరకు ఉద్యమ గానాన్ని, సాహిత్య అధ్యయనాన్ని వదలని ఈ మాన్య మహనీయుడు సాయి బాబా అని తెలిపారు.కేవలం సాయి బాబా మెదడు తోనే బయటపడ్డ ఫాసిస్టు రాజ్యం,అలాంటిది సాయి బాబా ఎంత గొప్పవాడో అర్థం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్,అడ్వకేట్ ఆనంద్,మోహన్,అశోక్,ఎంపీటీసీ మన్నెమ్మ,పోలేపాక వెంకన్న, మంగిలాల్ నాయక్,భాస్కర్,హాచ్య నాయక్,బొమ్మేనా అశోక్,కిరణ్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి

**- డోర్నకల్ మహిళా సంఘం ( ఐద్వా) మండల కమిటీ పిలుపు.**




గార్ల/ అక్టోబర్ 14/ నిజం న్యూస్:- మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండల మహిళా సంఘం, ఐద్వా మండల కమిటీ సమావేశం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం డోర్నకల్ మండల అధ్యక్షురాలు బొబ్బలక్ష్మి అధ్యక్షతన అక్టోబర్ 14న జరిగింది. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత పాల్గొని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం కొత్తగూడెం టౌన్ లో తెలంగాణ రాష్ట్ర జరగబోయే 21 22 23 రోజులపాటు జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని, ఇట్టి మహాసభలో గతంలో చేసిన కార్యక్రమాలు భవిష్యత్తులో, సంఘం తరపున తీసుకుపోయే మహిళా సమస్యలపై నిర్ణయాలు చేస్తారని, తెలిపారు. అదేవిధంగా 21 వ తారీకు జరగబోయే బహిరంగ సభను అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇంకా ధనలక్ష్మి శేట్టి జయమ్మ జినుగా విజయ రాయల జ్యోతి ప్రమీల తదితరులు పాల్గొని మహిళా సమస్యలపై ప్రసంగించారు.

# అఖిలభారత లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ పిలుపుమేరకు ధర్నా



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం) అఖిలభారత లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన్ 1964 పిలుపుమేరకు ఎల్ఐసి వనపర్తి బ్రాంచ్ ముందు గేట్ ధర్నా మన్యం వనపర్తి బ్రాంచ్ అధ్యక్షుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.జోనల్ కార్యవర్గ సభ్యులు ఎం తిరుపతయ్య పి నరేందర్ రెడ్డి గారు వారితోపాటు లియాఫి 1964 హైదరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, ఇందిరా మన్యం పొలిటికల్ యాక్షన్ అధ్యక్షులు, జి శ్యాంసుందర్ గౌడ్ సోషల్ వెల్ఫేర్ నెంబర్, మాట్లాడుతూ ఎల్ఐసి లో కొన్ని మార్పు రావడం జరిగింది దాని వ్యతిరేకిస్తూ నిరసన దీక్ష చేపట్టడం జరిగింది ముఖ్యంగా మినిమం సమ్మర్సోడు ఒక లక్ష రూపాయల ఉన్నదాన్ని రెండు లక్షల పెంచడం జరిగింది. అదేవిధంగా ప్రీమియం రేట్లు పెంచడం పాలసీదారులకు బోనస్ రేటు పెంచాలని ప్రధాన డిమాండ్లతో ఇవాళ ధర్నా నిర్వహించాం కాబట్టి ఎల్ఐసి మేనేజ్మెంట్ దిగివచ్చి ఐఆర్డీఏకు సూచించి పాత పద్ధతిలోని గ్రామీణ ప్రాంతంలో నివసించే ప్రజలు తక్కువ ప్రీమియంతో అయితే ఎల్ఐసి కట్టుకుంటారని ఎక్కువ ప్రీమియం పెడితే కట్టలేరని పాత పద్ధతిలో అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం పూర్తిగా ఈ పద్ధతిని వ్యతిరేకిస్తున్నాం నిత్య నిరంతరం ఏజెంటు ప్రజల్లోకి వెళ్లి పాలసీలు తీసుకు రావడం జరుగుతుంది ప్రజల యోగక్షేమను కోరే ఏజెంట్ మిత్రుడు మళ్లీ ప్రీమియం ఎక్కువైంది అంటే ప్రజలకు ఇబ్బందికరంగా ఉంటుందని అదేవిధంగా బోనస్రస్ రేట్ పెంచాలని ప్రధాన డిమాండ్లు చేయడం జరిగింది అందుకు ప్రతిరోజు నిరసనగా నల్ల బ్యాడ్జి ధరించి ఎల్ఐసి వనపర్తి బ్రాంచ్ ఆఫీసులో విధులు ఏజెంట్ మిత్రులు నిర్వహిస్తున్నారని అదేవిధంగా ఈనెల 21వ మరియు 28 తేదీలలో గేట్ ధర్నా ఉంటుందని అఖిలభారత పిలుపు వచ్చేవరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయని ఎల్ఐసి మేనేజ్మెంట్ కొత్త పాలసీలు ప్రవేశపెట్టిన మేము పాలసీలు చేయమని ప్రీమియం ఎక్కువైందని ఏజెంట్ మిత్రులు కూడా ఎవ్వరూ కొత్త పాలసీలు చేయరని తెలియజేస్తున్నాం ఆల్ ఇండియా లెవెల్ లో ఈ ధర్నా కార్యక్రమం జరుగుతా ఉంది కాబట్టి వనపర్తి బ్రాంచ్ ముందు మేము ధర్నా నిర్వహించడం జరుగుతుంది. వనపర్తి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎస్ కృష్ణ మరియు కోశాధికారి పి నరసింహ స్వామి లియా పి నాయకులు ఏం సాయిరెడ్డి చంద్రయ్య జి రాముడు సూర్య నాయక్ కృష్ణ ప్రభాకర్ శేఖర్ రావు వెంకటరామిరెడ్డి కృష్ణయ్య శెట్టి పెద్దయ్య గౌడు కృష్ణ తదితర ఏజెంట్ మిత్రులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్..



కల్వకుర్తి తలకొండపల్లి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 14 ( నిజం చెపుతాం ): కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం పరిధిలోని పడకల్ గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతు చౌటి సాయమ్మ పెంటయ్య చనిపోవడం జరిగింది ఈ విషయం పడకల్ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి 3000/- రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గోవింద్ జంగయ్య మాజీ సర్పంచ్ చౌటి రమేష్ మాజీ వార్డ్ మెంబర్ చౌటి అనిత ఎల్లయ్య చౌటి విజయ్ కుమారు బండగల్ల చందు చెవిటి మల్లేష్ చెవిటి కుమార్ చౌటి చిన్న కిష్టయ్య చౌటి రవి చెవిటి కుమార్ శివగల నరసింహ శివగల్లా శ్రీకాంత్ చెవిటి వెంకటయ్య చౌటి బాషయ్య చౌటి పురుషోత్తం చౌటి వెంకటయ్య చౌటి మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# చట్టాలపై అవగాహన కలిగిస్తున్న డిఫెన్స్ లీగల్ ఎడ్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం) జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో 2024 సవాయిగూడెం గ్రామంలో వనపర్తి జిల్లా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య మాట్లాడుతూ నిషేద భూములు మరియు లావుని పట్టా భూముల చట్టాల పై మరియు మోటార్ వెహికల్స్ చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. తల్లిదండ్రులు తన యొక్క పిల్లలకు వాహనాలు ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలాని లేనిపక్షంలో వారి పై క్రిమినల్ కేసులు అయిన తర్వాత ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు కారు కావున బంగారు భవిష్యత్తును చేతులారా మనమే నాశనం చేసిన వాళ్ళం అవుతాము అని తెలియజేశారు. డిఫెన్స్ కౌన్సిల్ శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ వేక్ అప్ గురించి తెలియజేస్తూ అత్యాశకు పోయి తమ డబ్బులు పోగొట్టుకోకూడదని తెలియజేశారు.నేటి యువత ఆన్లైన్ గేమ్స్ కు బానిసలై తల్లిదండ్రుల వద్ద డబ్బులను తీసుకుని అనేక చెడు అలవాట్లకు పాల్పడి పోగొట్టుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ జగదీశ్వర్ రెడ్డి గ్రామ పెద్దలు లోకదాలత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వకంగా జిల్లా ఎస్పీ ని కలిసిన పోక్సో కోర్టుకు పిపి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం) వనపర్తి జిల్లా పోక్సో కోర్టుకు సంబంధించి ప్రభుత్వం నియమించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాసచారి జిల్లా కోర్టు పబ్లిక్ ప్రసిక్యూటర్ గోపాల్ రెడ్డి తో కలిసి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్,ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేశారు.ఎస్పీ పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా బాదితులకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లు జిల్లా పోలీస్ అధికారులు,కోర్టు కానిస్టేబుల్ సమన్వయంతో బాధితులకు అండగా ఉండి వారి తరుపున వాదనలు వినిపించి శిక్షల శాతం పెంచి బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ అన్నారు.

# ప్రధాన మంత్రి భీమా యోజన అమలు పై బ్యాంకర్లు నిర్లక్ష్యం

### - జిల్లా దిశ చైర్ పర్సన్ డాక్టర్ మల్లు రవి



ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 14 (నిజం చెపుతాం)నిరుపేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భీమా పాలసీల పై ప్రజలకు అవగాహన కల్పించి భీమా చేయించండి.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను అధికారులు, బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేస్తేనే ప్రజలకు లబ్ధి చేకూరుతుంది వనపర్తి జిల్లా దిశ చైర్ పర్సన్ డా. మల్లు రవి పేదల అభ్యున్నతి, సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం చట్ట సభల్లో బిల్లు పెట్టీ అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి, ప్రధాన మంత్రి సురక్ష యోజన, ఆటల్ భీమా యోజన వంటి ముఖ్యమైన పథకాల పై ప్రజల్లో అవగాహన కల్పించకుండా లక్ష్యం సాధించడంలో బ్యాంకర్లు నిర్లక్ష్యం వహిస్తున్నాయని వనపర్తి జిల్లా దిశ కమిటీ చైర్ పర్సన్, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా మల్లు రవి అన్నారు.సోమవారం వనపర్తి జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించగా డా.మల్లు రవి అధ్యక్షత వహించారు. ఈ సమీక్ష సందర్భంగా మొదటగా బ్యాంకర్ల ద్వారా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు వాటి లక్ష్య సాధన పై సమీక్ష నిర్వహించారు. ఒక్కో బ్యాంకు కు నిర్దేశించిన లక్ష్యాలు, సాధించిన అంశాల పై లీడ్ బ్యాంక్ మేనేజర్, బ్యాంక్ మేనేజర్ లను వివరాలు అడిగారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి పథకానికి కేవలం సంవత్సరానికి 430 కడితే 2 లక్షల జీవిత భీమా వస్తుందని, అదే ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకంలో సంవత్సరానికి కేవలం 20 రూపాయలు చెల్లిస్తే ప్రమాదం జరిగినప్పుడు పాక్షిక అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష్య రూపాయలు, శాశ్వత అంగ వైకల్యం ఏర్పడితే 2 లక్షల రూపాయల ఇన్స్యూరెన్స్ వస్తుందన్నారు. అటల్ భీమా యోజన పెన్షన్ స్కీం కింద నెలకు రూ.300/- చెల్లిస్తే 60 సంవత్సరాల తర్వాత నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇంత ముఖ్యమైన భీమా పథకాలను ప్రజలకు చెరవేయడంలో బ్యాంకులు పూర్తిగా నిర్లక్ష్యం వహించాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక్కో బ్యాంకు ఒక్కరూ, ఇద్దరు రెండంకెల సంఖ్యలో భీమా చేయించారని వాటిని రెన్యువల్ వచ్చేసరికి జీరో అయ్యిందని అన్నారు. ఇంత నిర్లక్ష్యం ఏమిటని బ్యాంకర్లను ప్రశ్నించారు. ముద్ర రుణాలు,టర్మ్ లోన్, ప్రయారిటీ సెక్టార్, నాన్ ప్రయారిటీ సెక్టార్ వారీగా ఇవ్వాల్సిన రుణాలు సైతం నిర్దేశించిన లక్ష్యాలు సాధించలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. పంట రుణాలు సైతం బ్యాంకర్లు లక్ష్యం మేరకు రైతులకు రుణాలు ఇవ్వడం లేదని అసహనం వ్యక్తం చేశారు. వచ్చే దిశ సమావేశం నాటికి ప్రజలకు అవగాహన కల్పించి లక్ష్యాలు సాధించాలని ఆదేశించారు. రైతులకు లక్ష్యం మేరకు రుణాలు ఇవ్వాలని ఆదేశించారు.ఎస్సి సంక్షేమ శాఖ ద్వారా యువతకు, మహిళలకు స్వయం ఉపాధికి 80 శాతం సబ్సిడీ తో 2021-22 లో మంజూరు అయిన రుణాలు ఇప్పటి వరకు గ్రౌండింగ్ కాకపోవడం పై చైర్ పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.80 శాతం డబ్బులు ప్రభుత్వం ద్వారా మంజూరు అయి బ్యాంకుల్లో డబ్బులు మూలుగుతున్న బ్యాంకులు ఇవ్వాల్సిన 20 శాతం ఇవ్వకుండా తాత్సారం చేయడం ఏంటని ప్రశ్నించారు. వారం రోజుల్లో సబ్సిడీ రుణాలు గ్రౌన్డింగ్ చేయాలని ఆదేశించారు. కొంతమంది బ్యాంక్ మేనేజర్లు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరు పై కలెక్టర్ కు సంజాయిషీ ఇవ్వాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కొరకు అమలు చేస్తున్న పథకాలను అధికారులు,బ్యాంకర్లు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా అమలు చేస్తే ప్రజలకు ఫలాలు అందుతాయని సూచించారు. సమాజంలో కుల మత భేదభవాలు లేకుండా అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో 28 సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. అన్ని మతాలు కులాల విద్యార్థులు ఒకేచోట నాణ్యమైన విద్యను అభ్యసించెందుకు ఒక్కోటి 25 ఎకరాల్లో సమీకృత గురుకుల పాటశాలలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలోని ప్రస్తుతం ఉన్న అన్ని గురుకుల పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు , వాటి మరమ్మతులకు ప్రతిపాదనలు ఇవ్వాలని, ఎంపీ నిధులు మంజూరు చేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, మరమ్మతులు పూర్తి చేయిస్తామని సూచించారు.అనంతరం విద్యా, వైద్యం, గ్రామీణ అభివృద్ధి శాఖ, మిషన్ భగీరథ, పౌర సరఫరాల శాఖ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహించారు.అన్ని గురుకుల పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల ఖాళీలను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న పాఠశాలల్లో విద్యార్థులను నమోదు చేయించడానికి దిశ సభ్యులకు బాధ్యతలు అప్పగించారు. వనపర్తి జిల్లా నుండి మిల్లర్లు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు ఇవ్వాల్సిన బియ్యం పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. బియ్యం ఇవ్వని మిల్లర్ల నుండి డబ్బులు వసూలు చేయాలని సూచించారు. విద్యుత్ శాఖ పై సమీక్ష నిర్వహిస్తూ జిల్లాలో ఇళ్లపై నుండి వెళుతున్న విద్యుత్ తీగలు తొలగింపు, కొత్త ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ సబ్ స్టేషన్ లో అవసరం పై పూర్తి నివేదిక ఇవ్వాలని విద్యుత్ శాఖ ఎస్. ఈ ను ఆదేశించారు. బి.ఎస్.ఎన్.ఎల్ శాఖ సమీక్ష సందర్భంగా జిల్లాలో సెల్ ఫోన్ సిగ్నల్ కు సమస్య రాకుండా కొత్త సెల్ టవర్ల కు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో దాదాపు అన్ని శాఖల పై సంక్షిప్త సమీక్ష నిర్వహించారు.అక్టోబర్ 22 న నాగర్ కర్నూలు జిల్లాలో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ ఒక రోజు వర్క్ షాప్ ఉంటుందని వనపర్తి జిల్లా సంబంధిత అధికారులు సైతం పాల్గొని వర్క్ షాప్ ను విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ సంక్షేమ శాఖల ద్వారా సబ్సిడీ రుణాల గ్రౌండింగ్ పై నివేదిక ఇవ్వాలని, అధికారులను ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసన సభ్యులు జి. మధుసూదన్ రెడ్డి,డి.సి.సి.బి. చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, మైనారిటీ బోర్డు చైర్మన్ ఒబెదుల్ల కొత్వాల్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, దిశ కమిటీ సభ్యులు కే. వీరయ్య, గంధం ఆంజనేయులు, చిన్నమ్మ థామస్, వెంకటేష్,శంకర్ నాయక్, ధనలక్ష్మి, డి.ఆర్డీఏ పి.డి. ఉమాదేవి,జిల్లా అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే,బ్యాంకర్లు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకున్న దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ

- యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయ అభివృద్ధికి చర్యలు
- రాజన్న ఆలయ అభివృద్ధి పై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- భక్తుల సౌకర్యార్థం అవసరమైన అన్ని వసతులు కల్పిస్తాం
- ఆలయానికి బంగారు తాపడం, వెండితో బయట పల్లకి ఉత్సవమూర్తుల తయారీకి ప్రణాళికలు
- రాజన్న సన్నిధిలో మంత్రి మనవడి పుట్టి వెంట్రుకల కార్యక్రమం
- వేములవాడ ఆలయాన్ని సందర్శించి స్వామి వారిని కుటుంబ సభ్యుల తో దర్శించుకున్న మంత్రి కొండ సురేఖ





వేములవాడ అక్టోబర్ 14 (నిజం చెపుతాం) యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలో పర్యటించిన రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ , ఎస్పీ అఖిల్ మహజన్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వేములవాడ రాజన్న ఆలయం అర్చకులు పూర్ణకుంభంతో మంత్రికి ఆలయంలోకి స్వాగతం పలికారు. వేద పండితుల ఆశీర్వాదం మధ్యలో మంత్రి స్వామివారి దర్శనం చేసుకుని కోడే మొక్కులు చెల్లించారు. రాజన్న దేవాలయం సన్నిధిలో మనవడి పుట్టి వెంట్రుకల కార్యక్రమాన్ని మంత్రి కుటుంబ సభ్యుల తో పూర్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ రాజన్న దేవాలయ అభివృద్ధిపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని, త్వరలోనే రాజన్న దేవాలయ అభివృద్ధి పై సీఎం స్థాయిలో అత్యున్నత సమావేశం జరుగుతుందని, శాస్త్రాల ప్రకారం



ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని అన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని రకాల వసతులను కల్పిస్తూ ఆలయ అభివృద్ధికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకున్నామని, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సైతం ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తున్నారని అన్నారు.యాదాద్రి తరహాలో వేములవాడ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని, యాదాద్రి ఆలయానికి 63 కేజీల బంగారంతో తాపడం ఏర్పాటు చేయాలని తమ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. వేములవాడ దేవాలయం వద్ద 65 కేజీల బంగారం 5000 కిలోల వెండి అందుబాటులో ఉందని వీటిని వినియోగించుకొని వేములవాడ ఆలయానికి సైతం బంగారు తాపడం, వెండితో పల్లకీలు, ఉత్సవ విగ్రహాలు రూపొందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని మంత్రి తెలిపారు.అనంతరం మంత్రి బద్ది పోచమ్మ ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పర్యటనలో మంత్రి వెంట ఆలయ ఈ.ఓ. వినోద్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ వైస్ చైర్మన్ మహేష్, అర్.డి. ఓ. రాజేశ్వర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా బుస్స దశరథం

- ప్రభుత్వ విప్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బుస్స దశరథం
- ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించిన ఆర్యవైశ్య సోదరులు



వేములవాడ,అక్టోబర్ 14,(నిజం చెపుతాం) ఆదివారం జరిగిన ఎన్నికల్లో మొత్తం 141 పోలవ్వగా బుస్స దశరథంకు 88 ఓట్లు, కట్కూరి శ్రీనివాస్ కు 53 ఓట్లు వచ్చాయి. బుస్స దశరథం 35 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ఆగిరి వెంకటేష్, చందా రాజు ప్రకటించారు. జిల్లా అధ్యక్షునిగా గెలిచిన బుస్స దశరథంను, వేములవాడ పట్టణ అధ్యక్షునిగా గెలిచిన సిద్ధంశెట్టి వేణును పలువురు అభినందించారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక



ముస్తాబాద్, అక్టోబర్ 14, (నిజం చెపుతాం) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల మహర్షి పబ్లిక్ స్కూల్ ఉన్నత పాఠశాలకు చెందిన కొండం సాయి తేజ్ గౌడ్ (7వ తరగతి) ఈనెల 4వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జరిగిన ఎస్జిఎఫ్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 క్రికెట్ సెలెక్షన్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్టు పాఠశాల కరస్పాండెంట్ జలజ తెలిపారు, ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి సాయి తేజ్ ను కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గ ఇంచార్జ్ కెకె మహేందర్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ చక్రధర్ రెడ్డి, గల్ఫ్ ఎన్ఆర్ఐ సెల్ తోట ధర్మేందర్, ఉపాధ్యాయ బృందం తధితరులు అభినందించారు.

# శీతల భవాని పోచమ్మ తల్లి ఆలయంలో అభిషేకం, హెూమ కార్యక్రమాలు...



వెల్దండ అక్టోబర్ 14 నిజం (నిజం చెప్పుతాం) వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో గ్రామ దేవత శ్రీ శీతల భవాని పోచమ్మ నూతన దేవాలయ నిర్మాణం, విగ్రహప్రతిష్టజరిగి మండల రోజులు పూర్తయిన సందర్భంగా ఆలయంలో పోచమ్మ తల్లికి అభిషేకం, హెూమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

**- మహనీయుల విగ్రహాలకు రక్షణ కల్పించాలి**

**- భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్**



కోనరావుపేట, అక్టోబర్ 14, (నిజం చెపుతాం)వరంగల్ జిల్లా దేశాయిపేటలో ఎస్సీ, ఎస్టీ, బీసీల ఆరాధ్య దైవం మహాత్మ జ్యోతి రావ్ పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అంటరాని తనం అసమానతలు రూపు మాపాలంటే అందరికీ విద్య అందాలని విద్య లేనందున జ్ఞానం లేకుండా పోయింది జ్ఞానం లేనందున నైతికత లేకుండా పోయింది నైతికత లేనందున ఐకమత్యం లేకుండా పోయింది. ఐకమత్యం లేనందున శక్తి లేకుండా పోయింది శక్తి లేనందున శూద్రులు అణిచివేయ బడ్డారు. ఇన్ని అనార్థాలు కేవలం "విద్య" లేక పోవడం వలన జరిగిపోయాయని, నేటి బహుజనులను విద్యావంతులు చేయడానికి తన జీవితాన్ని మొత్తని ధారపోసి సామజిక అసమానతలపై అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుడు భారత ప్రథమ సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడెట్కన మహాత్మా జ్యోతీ రావ్ పులే గారు అని, మహిళలుకు విద్య అందించాలని, మొట్ట మొదటిగా తన భార్య అయిన సావిత్రీబాయి పూలే గారికి విద్య నేర్పి, ఆమె ద్వార అనేక మంది మహిళలు విద్యను అందించారని, అలాంటి మహనీయుల విగ్రహాలను ధ్వంసం చేయడం అంటే ఎస్సీ, ఎస్టీ, బీసీలను అవమాన పరచడమే అని అన్నారు. పోలీస్ యంత్రాంగం ఆలస్యం వీడి దుండగులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ప్రభుత్వానికి మహనీయుల పట్ల గౌరవం ఉంటే ఇలాంటి సంఘటన జరగకుండా మహనీయుల విగ్రహాల సీసీ కెమెరా ఏర్పాటు చేసి వాటికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు మాసం సుమన్ దొబ్బల అరుణ్, పరశురాం, అజయ్ సుదీర్ దిలీప్ రత్నయ్య రాజు తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో లో బ్లాక్ బెల్ట్ సాధించిన సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నన్




వేములవాడ, అక్టోబర్ 14,(నిజం చెపుతాం) ఈనెల 13, వ తేదీన హైదరాబాద్ లో జరిగిన టైక్వాండో కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో వేములవాడకు చెందిన సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నన్ ప్రతిభ కనబరిచి బ్లాక్ బెల్టు ను కైవసం చేసుకొని,టైక్వాండో కరాటే అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి ప్రవీణ్ కుమార్ కు బ్లాక్ బెల్టును అందజేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మన్నన్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మాస్టర్ మన్నన్ వందలాదిమంది బాల బాలికలకు శిక్షణ ఇస్తూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి , ఇంటర్నేషనల్ కరాటే పోటీల్లో మెడల్స్ సాధిస్తున్నారని కొనియాడారు. తైక్వాండో కరాటే క్రీడాను జిల్లాలో బలోపేతం చేస్తానని కృషి చేస్తానని అన్నారు. ప్రతిరోజు వేములవాడలో సినారె కళామందిర్ లో సాయంత్రం 5.30 గంటలకు కరాటే, టైక్వాండో శిక్షణ ఇస్తున్నట్టు ఆయన తెలిపారు.

# విద్యా దీవెన చెక్కుల పంపిణీ ఇంటింటికి బిఎల్ఆర్

**- స్వయంగా ఎంబీబీఎస్ సాధించిన విద్యార్థుల ఇంటికి వెళ్లనున్న ఉప్పల్ ఎమ్మెల్యే,**




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14( నిజం చెబుతాం)విద్య దీవెన చెక్కులను ఎంబిబిఎస్ లో సీటు సాధించిన విద్యార్థుల ఇంటింటికీ విద్యార్థులను అభినందించి చెక్కులు పంపిణీ చేయనున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల కార్పొరేటర్లు బాజీ కార్పొరేటర్లు మాజీ డివిజన్ అధ్యక్షులు మాజీ ప్రధాన కార్యదర్శిలు ఉద్యమకారులు మహిళా సోదరీమణులు యువత కార్యకర్తలు అభిమానులు పాల్గొనాలని బిఎల్ఆర్ అన్నారు, మంగళవారం ఉదయం 8 గంటలకు ( రామంతాపూర్) 8 గంటల 30 నిమిషాలకు వెంకట్ రెడ్డి నగర్ ( హాబ్సిగూడ) 9 గంటలకు (నాచారం)9 గంటల 30 నిమిషాలకు ( మల్లాపూర్) ఎమ్మెల్యే పాల్గొనే కార్యక్రమాలలో పాల్గొనాలని అన్నారు

# ప్రొఫెసర్ సాయిబాబా పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కేటీఆర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14, నిజం చెబుతాం)భారతీయ పండితుడు, రచయిత, మానవ హక్కుల కార్యకర్త, ఢిల్లీ యునివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణ వార్త తెలియడంతో వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్ ), ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, కాలేరు వెంకటేష్, మాజీ పార్లమెంట్ సభ్యులు బాల్క సుమన్, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్.

# క్రీడలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం..

**- గత ప్రభుత్వం 10 సం క్రీడారంగాన్ని విస్మసించింది..**

**- రానున్న రోజుల్లో క్రీడలకు పెద్దపీట..**

**- మండల, జిల్లా స్థాయిలో కోచింగ్ సెంటర్లు..**

**- సీఎం కప్ టార్చ్ రిలే క్రీడా ర్యాలీకి ఘన స్వాగతం పలికిన క్రీడాకారులు..**

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14 (నిజం చెపు దాం):- పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోఈ రోజున సుల్తానాబాద్ మండలంలో సీఎం కప్ టార్చి రిలే క్రీడా జ్యోతి ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం శాస్త్రి నగర్ నుండి జూనియర్ కాలేజీ వరకు ర్యాలీలో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ వద్ద ఎమ్మెల్యేకు క్రీడాకారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోనే సుల్తానాబాద్ క్రీడాకారులకు పుట్టినిల్లు అని ఇక్కడి నుండి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులు ఉన్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలు క్రీడలను విస్మరించి పాలన కొనసాగించిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహజంగా వాలీబాల్ క్రీడాకారుడు కాబట్టి క్రీడలను ప్రోత్సహించి జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పంతో క్రీడలకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చిస్తున్నారని అన్నారు. ఈ నెల 21వ తేదీ నుండి ప్రతి మండల జిల్లా హెడ్ క్వార్టర్స్ లలో కబడ్డీ వాలీబాల్ కోకో ఇతరత్రా క్రీడలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర క్రీడా శాఖ మంత్రితో చర్చించి ఒలంపిక్ క్రీడలను తెలంగాణ ప్రాంతంలో నిర్వహించాలని ఇక్కడి క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్నారని వివరించారని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించాలనే సంకల్పంతోనే క్రికెటర్ క్రీడాకారుడు సిరాజ్ జానీ, నికిత్ జరిన్, లకు డిఎస్పి ఉద్యోగాలు ఇచ్చి ప్రోత్సహించారని అలాగే వరంగల్ క్రీడాకారుడికి కోటి రూపాయల నగదును అందించి వరంగల్ నడిబొడ్డులో ఆరు వందల గజాల స్థలాన్ని కేటాయించి ప్రోత్సహిస్తున్నారని పేర్కొన్నారు. క్రీడలపై ప్రత్యేక మక్కువ చూపిస్తున్నారని రానున్న రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో అలాగే జిల్లా కేంద్రంలో కోచింగ్ జిమ్ము సెంటర్ లను నెలకొల్పే సంకల్పంతో ముఖ్యమంత్రి ముందుకు పోతున్నారని పేర్కొన్నారు. సీనియర్ క్రీడాకారులు నూతనంగా క్రీడారంగంలోకి ప్రవేశిస్తున్న క్రీడకాలను ప్రోత్సహించి వాళ్లను క్రీడారంగంలో రాణించే విధంగా సహకారం అందించాలని అన్నారు. సుల్తానాబాద్ లో కేలో ఇండియా కోచింగ్ సెంటర్ ను నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు అనంతరం క్రీడారంగంలో రాణించిన క్రీడాకారులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్




శ్యాం ప్రసాద్ లాల్ మరియు సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు మరియు మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ మరియు డివైస్ ఓ సురేష్, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపల ప్రకాష్ రావు , అంతటి అన్నయ్య గౌడ్ , సాయిరి మహేందర్ , వేగోళం అబ్బాయి గౌడ్ చిలుక సతీష్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముత్యాల రవీందర్ తోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 14, ( నిజం చెబుతాం )భారతీయ పండితుడు, రచయిత, మానవ హక్కుల కార్యకర్త, డిల్లీ యునివర్సిటీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణ వార్త తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులర్పించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్. అనంతరం వారు మాట్లాడుతూ ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఆనంద్ కళాశాలలో ఇంగ్లిష్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా పనిచేసారని ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దారని, ఎంతోమందికి ఆదర్శంగా ఉన్నారని వారి జీవనశైలి చెప్పకనే చెబుతుందని అన్నారు. తన జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాలు ఒడిదుడుకులు ఎదుర్కొని ముందుకు సాగారని గుర్తు చేశారు. స్వేచ్ఛ సమానత్వం కోసం పాటుపడి పదేళ్ల జైలు జీవితం గడిపారని గుర్తు చేశారు. ఎంతో ఉన్నతమైన తన తెగువ దృఢ సంకల్పం భావితరాలకు ఆదర్శప్రాయంగా నిలిచారని తెలిపారు. ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనను 2017లో జైలులో నిర్బంధించగా, 2024లో నిర్దోషి అని తేలడంతో విడుదల చేసారని తెలిపారు. జీఎన్ సాయిబాబా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిజాం వైద్య విజ్ఞాన సంస్థ (నిమ్స్)లో చేరి చికిత్స పొందుతూ మరణించారని, చాలా బాధాకరమైన విషయం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కాసం మహిపాల్ రెడ్డి, నాయకులు నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ రావు పల్లి గ్రామ పంచాయతీ ఇందిరమ్మ కమిటీ



కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజ%శీ% న్యూస్ అక్టోబర్ 14 గ్రామ కమిటీ చైర్మన్ స్పెషల్ ఆఫీసర్ యూనిస్ ఖాన్ కన్వీనర్ యం జ్యోతి గ్రామపంచాయతీ కార్యదర్శి గ్రామం కమిటీ సభ్యులు మహిళ సభ్యులు నంగి గంగవ్వ వంచసప్ప గ్రామ డెవలప్మెంట్ సభ్యులు బంగిలేంటి రమేష్ గౌడ్ కిరణ్ మొత్తమల్ల నారాయణ నారాయణ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అజయ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ కన్వీనర్ జగన్ సుబ్బరి రాజు గైని సునీల్ మొత్తమల్ల లక్ష్మణ్

# పార్కలగండిలో దుర్గదేవిని ధర్శించుకున్నా మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు



దమ్మపేట, అక్టోబర్-14,(నిజం చెపూతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పార్కలగండి లో దేవి శరన్న నవరాత్రి సందర్భంగా పార్కలగండి ఆలయ కమిటీ సభ్యులు కాక శివశంకర్ ప్రసాద్ ఆహ్వానం మెరకు ఈ రోజు దుర్గాదేవి అమ్మ వారి ప్రత్యేక పూజ కార్యక్రమం కమిటీ సభ్యులు తో పాల్గోని దుర్గాదేవి అమ్మా వారి ఆశిస్సులు అందుకున్నా అశ్వారావుపేట నియోజిక వర్గ మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గాదేవి అమ్మా వారి దివ్య ఆశిస్సులు అందరి పై ఉండాలి అని ,పాడిపంటలుతో,సుఖసంతోషలతో ప్రజలు తులతూగాలని తాటి.వెంకటేశ్వర్లు వారు అన్నారు.తదుపరి ముఖ్య అతిథి గా హాజరు అయిన మాజీ ఎమ్మెల్యే గారికి ఘనం గా శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో పదం అశోక్,కొమరం శివరామ కృష్ణ, దాట్ల వెంకటేష్, కుర్సం సాయి శెట్టిపల్లి వంశీ కీసరి మహేష్ దాట్ల పొట్టి బైట లక్ష్మి, సోయం భద్రమ్మ బైట సుక్కమ్మ బైట సుభద్ర మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

# తిరుమలాయపాలెం మండల తెలంగాణ బీసీ సంఘం అధ్యక్షుడిగా నిమ్మల సురేష్ నియామకం



నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 14 తిరుమలయపాలెం,, తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గం తిరుమలాయపాలెం మండలం అధ్యక్షులుగా నిమ్మల సురేష్ ని నియమించారు. వివరాల్లోకి వెళ్ళితే...జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య గారు,రాష్ట్ర అధ్యక్షులు..... టి ఆర్ చందర్ గారి సూచనతో జిల్లా అధ్యక్షులు లింగబోయిన శ్రీనివాస్ ఆదేశాల మేరకు పాలేరు నియోజకవర్గ ఇ%శీ%న్చార్జి పోశం నాగార్జున ఆధ్వర్యంలో నిమ్మల సురేష్ తెలంగాణ బీసీ సంఘం తిరుమలాయపాలెం అధ్యక్షులుగా భాద్యతలు అప్పగిస్తూ....,సంఘం అభివృద్ధికి కృషి చేయలని .సురేష్ ఇంకా మునుముందు మరిన్ని భాద్యతలు నిర్వహించాలని మండల అధ్యక్షులుగా నియనించటం జరిగిందని అయన ఒక ప్రకటనలో తెలిపారు

# ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కౌన్సిలర్ బాదావత్ రవి నాయక్



మహేశ్వరం, అక్టోబర్ 14 నిజం, న్యూస్ ప్రతినిధి: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని తుక్కుగూడ మున్సిపాలిటీ కౌన్సిలర్ బాధావత్ రవి నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు శ్రీధర్ రెడ్డి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రావణ దహనానికి వొచ్చిన కాలనీ వాసులు లకి ధన్యవాదములు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 14,( నిజం చెబుతాం ) హబ్సిగూడ డివిజన్ వెంకట్ రెడ్డి నగర్ కాలనీ లొ మొదటి సరిగా బస్టాండ్ ప్రాంగణంలో రావణ దహన జిమ్మీ చెట్టు పూజ పాలపిట్ట దర్శనం కి వచ్చిన ప్రజలకి ధన్యవాదాలు, నాకు సహకరించి అక్కడికి వచ్చిన కాలనీ పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపిన ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్,

# అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్ డాక్టర్ నిమ్ సింగ్ ప్రేమి ని కలిసిన పంజాల శ్రవణ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14,( నిజం చెబుతాం)తెలంగాణ పర్యటనలో భాగంగా అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ చైర్మన్ నిమ్ సింగ్ ప్రేమ ని మాసబ్ ట్యాంక్ లో మర్యాద పూర్వకంగా కలిసిన పంజాల జైహింద్ గౌడ్ నవ సంఘర్షణ సమితి జాతీయ అధ్యక్షులు మాట్లాడుతూ కరోనా సమయంలో ఎంతో మందికి బాసటగా నిలిచి,పేద ప్రజలకు జరుగుతున్న అన్యాయాల పైన ప్రశ్నించే విధంగా పేద ప్రజలకు అండగా ఉండి పోరాడుతున్న అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ సభ్యులకు ధన్యవాదాలు. తెలంగాణలో నూతన కమిటీవేయడం జరిగినది. కార్యక్రమంలో అగిరప్ప కొమ్ము హెచ్ ఆర్ ఓ తెలంగాణ చైర్మన్ మొహమ్మద్ అఫ్జల్ వైస్ ప్రెసిడెంట్ తెలంగాణ పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ బీజేపీ రాష్ట్ర నాయకులు తిరునగరి రాజేష్ కుమార్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ హెచ్ ఆర్ వో కృష్ణ కాంత్ సింగ్ హెచ్ ఆర్ వో ఇండియా ప్రెసిడెంట్ రఫియా షకీల్ డైరెక్టర్ ఆఫ్ మైనారిటీ హెచ్ ఆర్ వో నితీష్ బాబు తదితరులు పాల్గొన్నారు

# ఎంబీబీఎస్ విద్యార్థిని చదువుకి బాసటగా ఉప్పల్ ఎమ్మెల్యే



**- మాజీ మంత్రి , బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ( కేటీఆర్ ) చేతుల మీదుగా చెక్కు అందజేత,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 నిజం చెబుతాం)చర్లపల్లి డివిజన్ మధు సుధన్ రెడ్డి కాలనీకి చెందిన లింగోజీ రమేశ్ మంగమ్మ కుమార్తె తేజ శ్రీ కొత్త గూడం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించింది.ఫీజు కట్టలేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఉప్పల్ శాసనసభ్యుడు బండారు లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో బి ఎల్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎంబీబీఎస్ కి అయ్యే ఫీజు 29,000/- రూపాయల చెక్కును కేటీఆర్ చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఎవరైనా ఎంబీబీఎస్ సీటు సాధిస్తే ఫీజు మొత్తం తానే చెల్లిస్తామని ఆయన తెలిపారుఈ కార్యక్రమం లో చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కాలేజీల యాజమాన్యాలతో ప్రభుత్వం చర్చలు జరపాలి

**- ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ ల విడుదల లో నిర్లక్ష్యం**



నిజం చెపుతాం షాద్ నగర్తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయక పోవడంతో సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు వారి తల్లి దండ్రుల ఇబ్బందులు పడుతున్నారని, సిబ్బందికి జీతాలు ఇవ్వలేక భవన కిరాయిలు చెల్లించలేక ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూన్నాయని ఎఐఎస్ఎఫ్ నాయకులు వ్యక్తం చేసారు. గత మూడు సంవత్సరాల నుండి ఫీజు బకాయిలు విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక డిగ్రీ కళాశాల యాజమాన్యాలు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక బంద్ చేస్తున్నట్లు ప్రకటించాయని ఎఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికి స్పందించకుండా మౌనంగా ఉండడం సరికాదని వారన్నారు. ఇప్పటికే అనేక సెలవులు రావడం వల్ల విద్యార్థులు విద్యా సంవత్సరంలో వెనుకబడ్డారని మళ్లీ రేపటి నుండి డిగ్రీ కళాశాలలు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసే వరకు నిరవధికంగా బంద్ చేస్తే విద్యార్థులకు తరగతుల నిర్వహణ, సెమిస్టర్ పరీక్షల నిర్వహణ ఆలస్యమే అవకాశం

# "కుక్కలతో పరేషాన్ భయాందోళనలో జనాలు పట్టించుకోని మున్సిపల్ అధికారులు



నిజం చెపుతాం షాద్ నగర్ షాద్ నగర్ మున్సిపాలిటీ లోని విజయనగర్ కాలనీ, టీచర్స్ కాలనీ రోడ్డులో గ్రామ సింహాలు సంచరిస్తున్నాయి. నిత్యం రద్దీగా వుండే రోడ్డు పై గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయందోళనలకు గురించేస్తున్నాయి. ఈ రోడ్డులో రెండు పాఠశాలలు వున్నాయి. ఇలా నిత్యం సంచరిస్తు చిన్న పిల్లలను తల్లి దండ్రులను బయపెడుతున్నాయి. పట్టణంలో ఈ మద్య కుక్కల స్వైర విహారం విచ్చల విడిగా ఉంది..

# కొత్త,పాత బ్రాహ్మణపల్లి గ్రామాల అభివృద్ధి పట్ల ప్రత్యేక చొరవ చూపిస్తా



**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి...**

మాడ్గుల అక్టోబర్ 14 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని కొత్త, పాత బ్రాహ్మణపల్లి గ్రామాల పై నాకు సంపూర్ణ అవగాహన ఉందని రాజకీయాలకతీతంగా గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.సోమవారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్వగృహంలో ప్రైవేటు వైద్యశాలలలో చికిత్స చేయించుకున్న నిరుపేదలకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఆయన అందజేశారు.కొత్త,బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన అన్న మేరీ కి 60 వేల రూపాయలు,పుష్పకు 50,000 వేలు, ధనరాజ్ రెడ్డి కి 60,000 వేలు,శేఖర్ కు 50,000, ధనమ్మకు 35,000 వేలు,ప్రేమలతకు 15,000 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు అయిన చెక్కులను ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుగ్గింపుడి మర్రెడ్డి,కో ఆప్షన్ తాజా మాజీ నెంబర్ తుమ్మ జోజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నాగయ్య (స్కైలాబ్ ), బాల్ రెడ్డి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎంపీకి దసరా శుభాకాంక్షలు తెలిపిన వైభవ్ రెడ్డి



చేవెళ్ల, అక్టోబర్ 14 (నిజం చెపుతాం న్యూస్) : దసరా పండుగ సందర్భంగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డికి చేవెళ్ల బీజేపీ యువ నాయకులు డా.వైభవ్ రెడ్డి దసరా శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం పలువురు బీజేపీ నాయకులతో కలిసి వెళ్లి, హైదరాబాద్లోని ఎంపీ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బీజేపీ నాయకులు ఎంపీకి జమ్మి ఆకులను ఇచ్చి ఒకరికొకరు ఆలింగనం చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఎంపీని కలిసినప్పుడు తన వెంట బీజేపీ నాయకులు సామ మాణిక్య రెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

# మాడ్గుల స్వయంభు శివాలయానికి తీర్థ ప్రసాద వెండి పాత్ర బహుకరణ

**- సూదిని కోదండ అరుణమ్మ వెంకట్ రెడ్డి దంపతులు..**



మాడ్గుల అక్టోబర్ 14 (నిజం చెపుతాం): మాడ్గుల మండల కేంద్రానికి సమీపంలోని పెద్ద మాడ్గుల స్వయంభూ శివాలయంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సూదిని కోదండ రంగారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారుడైన సూదిని కోదండ వెంకట్ రెడ్డి దంపతులు సూదిని కోదండ రంగారెడ్డి పేరుమీద స్వయంభు శివాలయానికి తీర్థ ప్రసాదానికి వెండి పాత్ర బహుకరించారు.వారి కుటుంబ సభ్యులు సోమవారం స్వయంభు శివాలయంలో శివునికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి మండల ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని శివుని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నెపాక జంగయ్య, మండల రేషన్ డీలర్ల అసోసిషన్ అధ్యక్షుడు అన్నె పాక పెద్దయ్య,మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మక్తాల కృష్ణయ్య గౌడ్,మండల మీసేవ అధ్యక్షుడు మసున వినోద్ మీ సేవ ప్రధాన కార్యదర్శి ఎమ్మెవెంకటయ్య,పెద్ద మాడ్గుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు బత్తుల శ్రీనివాస్ రెడ్డి, బత్తుల కొండల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సంకు విస్తృత బందోబస్తు

**- రాష్ట్ర హోంశాఖామాత్యులు వంగలపూడి అనిత**

**- కమాండ్ కంట్రోల్ ను సందర్శించి, సిసి కెమెరాలను పరిశీలించిన హోం మంత్రి**

**- సిరిమాను తిరిగే ప్రధాన జంక్షన్లు వద్ద బ్యారికేడ్లును పర్యవేక్షించిన మంత్రి అనిత**



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 14 : విజయనగరం పట్టణంలో అక్టోబరు 14, 15 తేదీల్లో నిర్వహిస్తున్న శ్రీ పైడితల్లమ్మ తొలేళ్ళు, సిరిమానోత్సవం సజావుగా నిర్వహించేందుకు జిల్లా పోలీసుశాఖ విస్తృత పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిందని రాష్ట్ర హోంశాఖ మరియు డిజాస్టర్ మేనేజ్మెంట్ మంత్రివర్యులు వంగలపూడి అనిత అక్టోబరు సోమవారం తెలిపారు. శ్రీ పైడి తల్లమ్మను సందర్శించేందుకు విచ్చేసిన రాష్ట్ర హోంశాఖ మంత్రివర్యులకు స్థానిక ఎమ్మెల్యే అతిధి గజపతిరాజు, పార్లమెంటు సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మరియు ఇతర అధికారులు సాదరంగా స్వాగతం పలికారు. ఆలయ సంప్రదాయం ప్రకారం ఆలయ అధికారులు మంత్రివర్యులకు మేళ తాళాలతో స్వాగతం పలకగా, మంత్రి అమ్మవార్కి ఘటాన్ని సమర్పించారు. అనంతరం, వేద పండితులు ఆశీర్వచనం అందించి, అమ్మవారి చిత్ర పటం, ప్రసాదాలు హోం మంత్రి వంగలపూడి అనితకు అందజేసారు. అనంతరం, రాష్ట్ర హోంశాఖామాత్యులు ఆలయం వద్ద జిల్లా పోలీసుశాఖ ఏర్పాటు చేసిన తాత్కాలిక కమాండ్ కంట్రోల్ రూంను సందర్శించి, బందోబస్తు, భద్రత ఏర్పాట్లును పర్యవేక్షించారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జిల్లా పోలీసుశాఖ చేపట్టిన భద్రత చర్యలను, బందోబస్తు ఏర్పాట్లును రాష్ట్ర మంత్రికి వివరించారు. పట్టణంలో వివిధ ప్రాంతాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసి, వాటిని కమాండ్ కంట్రోల్ రూంకు అనుసంధానం చేసినట్లు, పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన భద్రతను కమాండ్ కంట్రోల్ రూం నుండే పర్యవేక్షించే విధంగాను, సందర్భనుసారంగా అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తున్నట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంత్రివర్యులకు వివరించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు వంగలపూడి అనిత మాట్లాడుతూ – రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ పైడితల్లమ్మ సిరిమానోత్సవంకు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసుశాఖ 2000 మందితో బందోబస్తు, భద్రత ఏర్పాట్లు చేసిందన్నారు. ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు టిక్కెట్స్ విక్రయాలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పట్టణంలో 80 సిసి కెమెరాలను వివధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసి, వాటిని కమాండ్ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షించే విధంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చర్యలు చేపట్టారన్నారు. ఆకతాయిల ఆట కట్టించేందుకు ప్రత్యేకం షీ టీమ్స్, దొంగతనాలను, జేబు దొంగతనాలను నియంత్రించేందుకు క్రైం టీమ్స్, దివ్యాంగులు, వృద్ధులకు దర్శనం కల్పించడంలో సహాయాన్ని అందించేందుకు పోలీసు సిబ్బందితో సేవాదళ్ ను, ప్రజలకు సహాయ పడేందుకు మూడు పోలీసు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడంతోపాటు, ట్రాఫిక్ రెగ్యులేషనుకు ప్రత్యేకంగా సిబ్బందిని కేటాయించామని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, స్థానిక ఎమ్మెల్యే అతిథి గజపతిరాజు, పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పల నాయుడు, ప్రజా ప్రతినిధులు, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఎస్.శ్రీనివాస్, టి.శ్రీనివాసరావు, సిహెచ్. సూరి నాయుడు, పలువురు ఎస్ఐలు మరియు ఇతర పోలీసు అధికారులు ఉన్నారన్నారు

# ముగిసిన మద్యం షాపుల లాటరీ




**- అత్యంత పారదర్శకంగా లాటరి నిర్వహణ**

**- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమాం**

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి ప్రతినిధి అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, (అక్టోబర్ 14: )జిల్లాలో 40 మద్యం షాపుల నిర్వహణకు సోమవారం జరిగిన లాటరి ప్రక్రియ అత్యంత పారదర్శకంగా జరిగిందని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. పాడేరులో పది, అరుకులో ఆరు, చింతపల్లిలో ఆరు, రంపచోదవారంలో పది, చింతూరులో ఎనిమిది మొత్తం 40 మద్యం షాపులకు గాను 1205 దరఖాస్తులు వచ్చాయని, ఐతే ఈ రోజు స్థానిక విఆర్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన లాటరిలో గెలుపొందిన వారికి షాపులు కేటాయించడం జరిగిందని, కాగా గెలుపొందిన వారు సకాలంలో డబ్బులు చెల్లించకపోతే తదుపరి గెలుపొందిన వారికి షాపు కేటాయించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో అన్ రిజర్వ్ కేటగిరీ లెకపొయినప్పటకీ పాడేరుకు సంబంధించి ఒక షాపుకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకున్న ఒక గిరిజనేతరునికి లాటరి లో రావడంతో తదుపరి వ్యక్తికి షాపు కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.ఈ లాటరీలో సంయుక్త కలెక్టర్ డా. ఎంజె అభిషేక్ గౌడ్, ఎక్సైజ్ సహాయ కమిషనర్ వి. మహేశ్వర్, రంపచోడవరం సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు నాగ రాహుల్, తదితరులు పాల్గొన్నారు

# ప్రొఫెసర్ సాయిబాబా మృతికి సంతాపం



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి )14–అక్టోబర్ గుంటూరు జిల్లా,పొన్నూరు ఉపా వంటి నల్ల చట్టాలకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన ఢిల్లీ యూనివర్సిటీ ప్రొఫెసర్ సాయిబాబా మృతి తీరని లోటని మానవ హక్కుల వేదిక కన్వీనర్ జిఎస్ రాయల్ అన్నారు. పొన్నూరు లోని కార్యాలయంలో సభ్యులు ఆయన మృతికి సంతాపంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతికి సంతాపంగా మౌనం పాటించి ఆయన ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిన పూనారు. శ్రీనివాస్, మస్తాన్రావు, వెంకటేశ్వర్లు ఆనంద్, సునీల్ పాల్గొన్నారు.

# అమ్మే తొలి గురువు..



పుస్తకాల్లో పాఠాలను ఉపాధ్యాయులు చెబితే%ొ% జీవిత పాఠాలను నేర్పేది మాత్రం అమ్మే. అందుకే ఎవరి జీవితంలోనైనా అమ్మే తొలి గురువు. పిల్లలు బాల్యంలో అమ్మ చుట్టూరా తిరుగుతూ ఆమె చేస్తున్న ప్రతిపనీ గమనిస్తూ ఉంటారు. తామూ ఆ పని చేయాలని ఆసక్తి కనబరుస్తారు. అప్పుడే ఆమె ఓ గురువులా ఏ పని ఎలా చేయాలో నేర్పిస్తుంది. వేలు పట్టుకుని నడక నేర్పిస్తుంది. 'అత్త%ొ% మామ, తాత%ొ%' అంటూ మాటలు రప్పించే ప్రయత్నం చేస్తోంది. పిల్లల మానసిక పరిజ్ఞానానికి టీచర్స్ కృషి చేస్తే అమ్మలు మాత్రం మనుషులనూ, పరిసరాలనూ, జీవితాలనూ.. అన్నింటినీ, అందరినీ.. చదవడం నేర్పిస్తారు. అందరి జీవితాల్లో తొలి గురువు అయిన అమ్మ గురించి..'మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్యదేవోభవ, అతిథి దేవోభవ' అని అమ్మకే తొలి గౌరవం ఇచ్చారు పెద్దలు. పిల్లలు ఈ లోకాన్ని తొలుత అమ్మ కళ్లతోనే చూస్తారు. తల్లిని అనుకరిస్తూ.. అమ్మ ఎటు వెళితే అటు వెళ్లాలని తొలి అడుగులు వేస్తారు. అలా బిడ్డల మొదటి ప్రయత్నానికి అమ్మే తొలి గురువు. తన ఒడిలో కూర్చోపెట్టుకుని, బిడ్డ తొలి పలుకులకు నిత్యం ప్రయత్నిస్తూనే ఉంటుంది. ఆధునిక అమ్మలు ఇంకాస్త ముందుకెళ్లి.. అ..ఆ..లు, ఎ,బి,సి,డిలు, జంతువుల, వస్తువుల పేర్లు పలికిస్తూ ప్రపంచాన్ని పరిచయం చేస్తున్నారు.బాల్యంలో ఎన్నో కొత్త విషయాలు ప్రయత్నించే క్రమంలో ఎదురుదెబ్బలు తగలడం సహజం. అలా అని అక్కడే ఆగిపోనీయకుండా జీవితంపై ఆశ కల్పిస్తూ ధైర్యం చెబుతుంది అమ్మ. కిందపడిన ప్రతిసారీ లేచి నడవమని ప్రోత్సహిస్తుంది. చేయిపట్టుకుని నడక నేర్పిస్తుంది. పెద్దయ్యేంతవరకూ మానసికంగా, శారీరకంగా, సామాజికంగా బలమైన వ్యక్తిగా మార్చేందుకు నిరంతరం కృషి చేస్తుంది. అందుకు తన జీవితంలో ఎన్నో త్యాగాలకు సిద్ధపడుతుంది.ఊహ తెలిసినప్పుడు జంతువుల కథలు, రాజుల కథలు, నీతి కథలు, హాస్య కథలు చెబుతుంది. వాటి ద్వారా మంచి, చెడు తారతమ్యాలు బోధిస్తుంది. అన్నం తినకపోయినా, అల్లరి చేసినా, అలిగినా, ఏడ్చినా– సామ దాన భేద దండోపాయాలతో అమ్మ పిల్లల్ని దారిలో పెడుతుంది. ఇంటికి బంధువులు వచ్చిన వేళ వారితో ఎలా మసలుకోవాలో తన కను సైగలతోనేక్రమశిక్షణ నేర్పిస్తుంది. ఏ ఊరు వెళ్లినా, ఎవరింటికి వెళ్లినా అక్కడ 'ఏది పెడితే అదే తినాలని, అల్లరి చేయకూడదని, పెద్దల విషయాల్లో జోక్యం ఉండకూడదని..' ఎన్నో పద్ధతులు నేర్పుతుంది. బంధువులు, ఇరుగుపొరుగు వారి పట్ల ప్రేమలు, ఆప్యాయతలు, గౌరవాలు చూపిస్తూ బంధాలను పరిచయం చేస్తుంది.చిన్నప్పుడు ఆటల్లో దెబ్బ తగలగానే పలికేది 'అమ్మా!' అనే. అలాగే స్నేహితులతో గొడవొస్తే పరిగెత్తుకుంటూ ఆ బాధ చెప్పుకునేది అమ్మతోనే. ఎందుకంటే వెంటనే స్పందించేది అమ్మే కాబట్టి. న్యాయమూర్తిలా మారి ఎవరిది తప్పో చెప్పి పిల్లల కోపాన్ని, ఆవేశాన్ని తగ్గించి, స్నేహం చెదరనీయకుండా చేసే నేర్పరి అమ్మ. ప్రతి విషయాన్నీ అవతలివాళ్ల వైపు నుంచి కూడా చూడాలంటుంది. శత్రువుల కన్నా స్నేహితులే మిన్న అంటూ కలుపుకుపోయే స్వభావాన్ని అలవరుస్తుంది. మంచిపని చేశామని చెబితే మెచ్చుకుంటూ.. ముద్దుతో తొలి కానుక ఇస్తూ, ఇష్టమైనది వండిపెట్టి ప్రోత్సహించేది అమ్మే.స్కూలు నుంచి ఇంటికొచ్చిన పిల్లల దగ్గర కూర్చొని ఓ గైడ్లా హోంవర్క్ చేయిస్తుంది. పిల్లల పరీక్షలే తన పరీక్షలుగా భావించి, చదివిస్తుంది. మార్కులు తక్కువ వస్తే.. 'తర్వాత మంచిగా ప్రయత్నించు' అని వెన్ను తడుతుంది. నిరుత్సాహపడితే చేయి అందించి నిలబెడుతుంది. తప్పుదారిలో నడిస్తే.. కఠినమైన స్వరంతో మందలిస్తుంది. భవిష్యత్తులో మంచి బాటలో నడిచేలా పునాదులు వేస్తుంది. చిన్న చిన్న విషయాలకు భయపడుతున్న సందర్భాల్లో గుండెలకు హత్తుకుని ఆత్మ విశ్వాసం నింపుతుంది.పిల్లల యుక్తవయస్సులో స్నేహితురాలిలా అర్థం చేసుకుంటుంది. మనసు బాగోనప్పుడు మంచి మాటలు చెప్పి, ధైర్యాన్నిస్తుంది. సామాజిక, మానవత విలువులకు దారిచూపుతుంది. లక్ష్య సాధనకు పట్టుదలే తొలిమెట్టు అని నేర్పిస్తుంది.పెళ్లయినా జీవితంలో ఏ సమస్య వచ్చినా మొదట గుర్తుకొచ్చేది అమ్మే. అమ్మతో మాట్లాడాక ఇచ్చిన సలహాకి మన ఆలోచన జోడిస్తే పరిష్కారం కనబడుతుంది. ఎలా ముందుకెళ్లాలో బోధపడుతుంది. సమాజంలో అమ్మ బోధనల ప్రభావం చాలా ఉంటుందని ఓ మహనీయుడు అన్నది సత్యవాక్కు. "ప్రతి అమ్మాయి/ అబ్బాయి విజయం వెనుక ఓ అమ్మ కచ్చితంగా ఉంటుంది. అలాంటి మాతృమూర్తికి మనం ఆజన్మాంతం రుణపడి ఉండాలి!'

# త్వరలో రోడ్డు మరమ్మత్తులు చేపడతాం: ఎమ్మెల్యే





నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి) 14- అక్టోబర్గుంటూరు జిల్లా,పెదకాకాని గ్రామ పరిధిలో నేషనల్ హైవే నుంచి నంబూరు గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల వర్షాలకు పూర్తిగా దెబ్బతింది. గ్రామస్తులు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దృష్టికి తీసుకువెళ్లగా సోమవారం ఆయన గ్రామాన్ని సందర్శించారు. పాడైపోయిన రోడ్లను త్వరలో మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఆయన వెంట కూటమి శ్రేణులు పాల్గొన్నారు.